నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 16 జూన్ 2023 | 1

ఉత్తమ గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనికాళేశ్వరం గ్రామపంచాయతీలో పనిచేస్తున్నఉత్తమ కార్మికులకు గురువారందశాబ్ది ఉత్సవాల సందర్భంగాపల్లె ప్రగతిపురస్కరించుకొనిఎంపీపీ రాణి బాయ్ జెడ్పిటిసి గుడాల అరుణసన్మానించారుఈ కార్యక్రమంలోసర్పంచ్ వసంతమోహన్ రెడ్డి ఎంపీటీసీ రేవల్లి మమతా నాగరాజుఉపాధి హామీ ఎపిఓ రమేష్ఉపసర్పంచి వార్డు నెంబర్లుగ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారుఘనంగా తెలంగాణ పల్లె ప్రగతి దశాబ్ది దినోత్సవ వేడుకలు.

బ్యాంకు రుణాలపై అవగాహన



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం లెంకలగడ్డ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం క్రాప్ లోన్, బంగారంపై బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్ రుణాలు లాభాదేవిల గురించి ప్రజలకు అవ గాహన కల్పించారు. అటల్ పెన్షన్ ప్రమాద బీమా ఏపీజేవై ఇన్సూరెన్స్ పథకాలు, ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. తెలంగాణ బ్యాంకులో బంగారు ఆభరణాలపై అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్, గోల్డ్ ప్రైజర్ సత్యనారాయణ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నత్త నడకన... పనులు..!

'మన ఊరు - మన బడి' కింద 1,164 పాఠశాలలు ఎంపిక

పనులు పూర్తైనవి 171 మాత్రమే..

ఇదీ ఉమ్మడి వరంగల్ జిల్లా దుస్థితి

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో 'మన ఊరు-మన బడి', 'మన బస్తీ-మన బడి' కింద మూడేండ్లలో రూ.7,200 కోట్లతో 26లక్షల పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేటలో ఈ పథకాన్ని ప్రారంభించారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,796 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా తొలి విడతలో 1,164 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించారు. ఇందులో ఫిబ్రవరిలో పనులు ప్రారంభించగా ఇప్పటి వరకు 171 బడుల్లో మాత్రమే పనులను పూర్తి చేశారు. మరో 993 పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు. నత్తనడకన పనులు నడుస్తుండడంతో విద్యాబోధనకు ఆటంకంగా మారింది. జూన్ 12వ తేదీ నుండి బడులు ప్రారంభమైన విషయం విదితమే. 4 నెలల కాలంలో ఆ మేరకు పనులు పూర్తి చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ ఏడాదిలోపే పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పూర్తి చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది మరికొన్ని పాఠశాలలను గుర్తించి రెండో విడతలో మౌళిక వసతులను కల్పించనున్నారు. చివరిలో మూడో విడతలో మిగిలిన పాఠశాలలను గుర్తించి వాటిలో మౌళిక వసతులను కల్పించి కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించినా ఆ దిశగా పనులు జరగకపోవడం గమనార్హం.



అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాల

జిల్లాల వారీగా చూస్తే...

వరంగల్ జిల్లాలో 645 ప్రభుత్వ పాఠశాలలుండగా తొలి విడత 223 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో కేవలం 27 పాఠశాలల్లోనే పనుల ను పూర్తి చేశారు. మరో 96 పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు. హన్మ కొండ జిల్లాలో 533 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో 176 పాఠశా లలను తొలివిడతలో ఎంపిక చేశారు. ఇందు లో కేవలం 20 బడుల్లోనే పనులు పూర్తయ్యాయి. మరో 150 పాఠశాలల్లో పను లు పూర్తి కాలేదు. జనగామ జిల్లాలో 508 పాఠశాలలున్నాయి. ఇందులో మొదటి విడతలో 176 పాఠశాల లను ఎంపిక చేశారు. కేవలం 38 బడుల్లోనే ప నులు పూర్తయ్యాయి. మరో 138 పాఠ శాలల్లో పనులు పూర్తి కాలేదు. మహబూబాబాద్ జిల్లాలో తొలి విడత లో 315 ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేశారు. ఇందులో 35 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మరో 280 పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు. ములుగు జిల్లాలో 353 ప్రభుత్వ పాఠశాలలుండగా, తొలివిడతలో 125 బడులను ఎంపిక చేశారు. ఇందులో 36 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మరో 89 పాఠశాలల్లో పనులు నేటికీ పూర్తి కాలేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 442 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో 149 పాఠశాలలను తొలివిడత గుర్తించారు. ఇందులో 15 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి కాగా, 134 పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు.





ఎత్తిపోతల పథకంతో సస్యశ్యామలం చేస్తాం

రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-కొత్తగూడ

పాకాల రిజర్వాయర్ నీటితో రామప్ప చెరువు నింపి తద్వారా కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలు నిర్మించి సాగునీటితో సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం కొత్తగూడ మండలంలోని మొండ్రాయిగూడెంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవంను జిల్లా కలెక్టర్ శశాంక, ఏటూరు నాగారం ఐటీడీఏ పిఓ అంకిత్, ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పక్కనే ఉన్న స్థలంలో శాశ్వత గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామసభలో మంత్రి గత ప్రభుత్వం చేపట్టిన గ్రామ అభివద్ధికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం 9 ఏళ్ల కాలంలో చేపట్టిన అభివద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పల్లె ప్రగతి దినోత్సవ సభలో మంత్రి మాట్లాడారు. ఈ ప్రాంతంను కూడా సస్యశ్యామలం చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రణాళిక రూపొందిస్తామని మూడు టీఎంసీల సామర్థ్యం గల పాకాల రిజర్వాయర్ నీటిని 200 రోజులు రామప్ప చెరువుకు తరలించి ఎత్తిపోతల పథకాలు నిర్మించడం ద్వారా రెండు పంటలకు నీరు అందించేలా కృషి చేస్తామన్నారు. రూ.12 కోట్లతో నాలుగు గ్రామపంచాయతీలకు బీటీ రోడ్లు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.9 కోట్లతో 60 సిసి రోడ్లు మంజూరు చేశామన్నారు. రూ.3కోట్ల50 లక్షలతో మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చామని, రూ.2.30 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. ఈనెల 24వ తేదీ నుండి 30 తేదీ లోపు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. జిల్లాలో ఒకరోజు నిర్వహించే కార్యక్రమంలో అర్హులైన రైతులకు 70వేల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలను అందించడం జరుగుతుందని చెప్పారు. పల్లె ప్రగతి దినోత్సవంలో మొదటి గ్రామంగా మోంద్రాయి గూడెంను సందర్శించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన శాఖ నిధుల నుండి రూ.10 లక్షలు గ్రామ అభివద్ధికి కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత యువతలో విద్యతో పాటు నైపుణ్యత పెంచే శిక్షణ కార్యక్రమాలను చేపట్టి ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలను చేపట్టాలని సమీకత గిరిజనాభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి అంకిత్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ ఈ ప్రాంత వాసులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ మొండ్రాయి గూడెం గ్రామంలోని 500 జనాభాలో 240 మంది రైతులకు రైతుబంధు వస్తున్నదని, కేసీఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు వర్తిస్తున్నాయన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి 10.50 లక్షల నిధులు విడుదల చేశామన్నారు. అనంతరం కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పడిన మొండ్రాయి గూడెం సఫాయి కార్మికులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకు ముందు ప్రజాప్రతినిధులు మాట్లా డారు. పురాతన ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని ఇండ్లు మంజూరు చేయాలని వర్షాకాలంలో ఇండ్లు లోనికి నీరు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొం టున్నందున బ్రిడ్జి ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఐటీడీఏ పీవో అంకిత్, ట్రైని కలెక్టర్ పింకేష్, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్, ఓడిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి పులుసం పుష్పలత, సర్పంచ్ బంగారి భారతి కిషన్ రావు,ఎంపీటీసీ సదయ్య, పిఎసిఎస్ డైరెక్టర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల ప్రత్యేక అధికారి సురేష్, పిఆర్ ఈఈ సురేష్, ఐటిడిఏ ఈఈ కళావతి, తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీవో భారతిపాల్గొన్నారు.





పల్లె ప్రగతి దేశానికే ఆదర్శం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల : పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సకల సౌకర్యాలతో గ్రామాలను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే అని పల్లె ప్రగతి కార్యక్రమం దేశానికే ఆదర్శం అని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది వేడుకలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా మండలంలోని కడవెండి గ్రామంలో గురువారం తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి మంత్రి పాల్గొని గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి,జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మన ఊరు-మన బడి పాఠశాలను ప్రారంభించి,అక్కడ ఏర్పాటు చేసిన సభలో పారిశుద్ధ్య కార్మికులకు కొత్త బట్టలు,అప్రాన్,బూట్లు ఇచ్చి సత్కరించారు. అనంతరం పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె ప్రగతి కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కడవెండి రుణం తీర్చుకోవడానికి ఈ పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమాన్ని ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నానని అన్నారు. కడవెండికి చరిత్ర ఉందని, మంచి చెడులను ఎంచి చూసే చైతన్యం ఈ గ్రామ ప్రజల్లో ఉందని అన్నారు. గతంలో ఇక్కడి నుంచి మంత్రి అయిన పొన్నాల లక్ష్మయ్య పట్టించుకోలేదని అన్నారు. 40 ఏళ్ళు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ వల్ల ఏమీ కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఈ నియోజకవర్గం అభివద్ధి చెందిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 14వేల456 గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయి, ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం,తహశీల్దార్ రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,సర్పంచ్ బెల్లినా రెడ్డి,ఎంపిటిసి కవిత,ఎంపీడీఓ సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,జిల్లా అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల :గ్రామ స్వరాజ్య స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి గ్రామాలను ప్రగతి పథంలో అభివద్ధి పరుస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా కొత్తపేట, లక్ష్మీపురం తండా, చల్లగరిగ గ్రామాలలో రూ 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కొత్తపేట గ్రామంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. చల్లగరిగలోని ఆయుష్ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పట్టణాలకు దీటుగా పల్లె ప్రకతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని,10 ఏళ్లలో చేసి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. రానున్న కాలంలో బీఆర్ఎస్‌నుఆదరించి, మరోసారి అధికారంలోకి తీసు కురావాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు.ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచులు గజ్జి రవి, నెహ్రూ నాయక్, వైస్ ఎంపీపీ రాంబాబు, ఎంపీడీవో రామయ్య, ఎంపీ ఓ రామకష్ణ, పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్, మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

పల్లె ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనం : ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి

మొగుళ్లపల్లి :తెలంగాణ పల్లె ప్రగతి రాష్ట్ర అబివృద్ధికి నిలువెత్తు నిదర్శనమని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి ఉత్సవాల వేడుకకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నాడు విద్యుత్,నీరు లేక కాలిపోయే మోటర్లతోటి వ్యవసాయాన్ని వదిలిపెట్టి పట్టణాలకు పారిపోయి బతుకుదామని రోజులని, నేడు రాష్ట్రం వచ్చిన తర్వాత పట్టణాలు వద్దు పల్లెలే ముద్దు అనే పరిస్థితి ఉన్నదన్నారు. యువకులు, ప్రజలు పట్టణాల నుండి గ్రామాలకు తరలి వస్తున్నారన్నారు. వ్యవసాయం చేసుకునే రైతాంగం రైతు కూలీలు ఈరోజు సగర్వంగా తెలంగాణ రాష్ట్రంలో బతుకుతున్న వాస్తవ విషయం ప్రతి పక్షాల నాయకులకు కనబడటం లేదన్నారు. గతంలో 2009 నుంచి 2014 వరకు శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఏదైనా గ్రామానికి రావాల్సి వచ్చినప్పుడు ఆ గ్రామంలోని సర్పంచ్‌కి ఫోన్ చేసి రేపు అక్కడ ఉన్న పరిస్థితి తెలుసుకున్న తరువాత సమస్య పరిష్కారం అయిన తరువాత గ్రామానికి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీరు అందించి ఆడబిడ్డల కష్టాలు తీర్చిన భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అడిషనల్ కలెక్టర్ దివాకర,ట్రైనీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఎంపిపి యార సుజాత సంజీవరెడ్డి, జడ్పిటిసి జోరుక సదయ్య, టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నరసింగరావు, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి వనిత పున్నం చందర్‌రావ్, ఎంపిడిఓ కష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



ఈసెట్‌లో 'సెయింట్ ఫాల్స్' పూర్వ విద్యార్థినికి స్టేట్ ఫస్ట్

ఆకాంక్షకు పాఠశాల యాజమాన్యం సన్మానం

నవతెలంగాణ-జనగామ

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈసెట్-2023)లో స్థానిక సెయింట్ ఫాల్స్ పాఠశాల పూర్వ విద్యార్థిని పుర్మ ఆకాంక్ష స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను పాఠశాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి జ్ఞాపకతో సత్కరించి సన్మానించారు. తాను పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో నేర్చుకున్న విషయ పరిజ్ఞానం తనకెంతో తోడ్పడిందని ఆకాంక్ష ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తపరిచింది. దీని ఫలితంగానే ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగలిగానని తెలిపింది. తన విజయానికి పునాది నందించిన పాఠశాల ఉపాధ్యాయులకు యాజమాన్యానికి కతజ్ఞతలు తెలిపింది. అలాగే తమ కూతురు విజయానికి పాఠశాల మూలకారణమని విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ ఫాదర్ జోసెఫ్ మాట్లాడుతూ విద్యార్థి ఆకాంక్షన అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతూ రాష్ట్ర జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.



విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-చిట్యాల

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మతిచెందిన సంఘటన గురువారం జరిగింది. మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ ఆవరణలో రైతు గాజవేని చంద్రయ్యకు చెందిన ఎద్దు మేత మేస్తున్న క్రమంలో క్రిందికి ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మతి చెందినట్లు రైతు తెలిపారు. ఎద్దు విలువ రూ.50వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి నష్టపరిహారాన్ని చెల్లించాలని బాధితుడు కోరాడు.

పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వడమే ప్రభుత్వ సంకల్పం

ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేదలు ఆరోగ్యంగా అన్ని సౌకర్యాలతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా తాగు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తుందని, ఉచితంగా పేదల గుడిసెలకు 59 జీవో ద్వారా పట్టాలు ఇస్తుందని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని నాలుగో వార్డులో నున్న నారాయణ నగర్‌లో రూ.5లక్షలతో నిర్మించనున్న మెటల్ రోడ్డు నిర్మాణానికి సిడిఎఫ్ నిధులనుంచి రూ.5 లక్షల కేటాయించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సమ్మెట రాజమౌళి అధ్యక్షతన నిర్వహించిన సభలో రవీందర్రావు మాట్లాడారు. తాము తెలంగాణ పోరాటాలలో సుమారు 15 సంవత్సరాల పాటు అనేక కష్టాలు పడ్డామనిఅన్నారు. ధర్నాలు రాస్తా రోకోలు, కేసులు, లాఠీచార్జీలతోపాటు జైలుపాల య్యామని అన్నారు. భవిష్యత్ తరాలు ఉన్నత విద్యలు ఆర్జించి ఉద్యోగాలలో స్థిరపడాలనే ఆకాంక్షతో పోరాటం చేసామని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల సౌకర్యాలు సాధించుకొని దేశానికి ఆదర్శంగా నిలిచామని అన్నారు. ఈ పరిస్థితిలో యువత, ప్రజలు మద్యానికి బానిస కాకుండా ఉన్న సదుపాయాలను సౌకర్యంగా వినియోగించుకొని ఎదగాలని అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడి చివరి వరకు ఉద్యమించి ప్రాణాలర్పించిన నున్న నారాయణ పేరుని ఈ కాలనీకి పెట్టడం సార్థకత చేకూరిందని అన్నారు. ఈ కాలనీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, బీఆర్ఎస్ నాలుగో వార్డు అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి కోరిక మేరకు కాలనీ అభివద్ధి కోసం వెంటనే మరో రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రూ.10 లక్షలు ఖర్చు చేయగానే మరో రూ.5 లక్షలు కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీప్రసన్న, మున్సిపల్ డిఈ చిప్ప ఉపేందర్, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, ఆరెంపుల విజయ హరిసింగ్, కో ఆప్షన్ మెంబర్ నిమ్మల శ్రీనివాస్, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ బీఆర్ఎస్ నాయకులు జగ్రిపోతుల వెంకన్న, మంగళంపల్లి కన్నా రామకష్ణ, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిలు రెహనా, ఉపేంద్ర, కలమ్మ, అనూష, పార్టీ యూత్ నాయకులు మునీందర్, వెంకటేష్ చారి, కాలనీ పెద్దమనిషి భువనగిరి దేవేందర్ పాల్గొన్నారు.



పక్కా గృహాలు కట్టించి పట్టాలు ఇవ్వాలి

జూన్ 18 నుండి 27 వరకు

రాష్ట్రవ్యాప్త బస్సు జాతా

ఇంటి నిర్మాణానికి రూ.15లక్షలు ఇవ్వాలి

జూన్ 19న తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు

జూలై 3న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఇండ్లు లేని నిరుపేదలు నివాసముంటున్న స్థలాలకు పట్టాలు ఇచ్చి పక్కా గహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల50వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఎస్ కుమార్‌తో కలిసి రాగుల రమేష్ పాల్గొని మాట్లాడారు. 2024 వరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా దేశంలో ఉన్న ఇండ్లు లేని వారందరికీ ఇల్లు కట్టిస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇండ్లు కట్టి ఇవ్వలేదన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్ రూమ్‌లను లబ్ధిదారులకు ఇవ్వడం లేదని విమర్శించారు. పేదలు ఆక్రమించుకొని నివాసం ఉంటున్న స్థలాలలో 125 గజాల స్థలంకు హద్దులు పెట్టి పట్టా ఇచ్చి మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదల మీద అక్రమంగా కేసులు బనాయిస్తూ కట్టుకున్న ఇండ్లను గుడిసెలను కూల్చివేసి దాడులు దౌర్జన్యాలకు పాల్పడడం సరికాదన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం ఎం చుక్కయ్య మంద సంపత్ మాట్లాడుతూ... స్థలాల కోసం గత సంవత్సర కాలంగా హనుమకొండ జిల్లాలో 11 కేంద్రాల్లో వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఉంటున్నారని తెలిపారు. వారికి పట్టాలు ఇచ్చి పక్కా గహాలు కట్టించాలని డిమాండ్ చేశారు. పక్కా గహాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో జూన్ 18 నుండి 27వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్న భూ పోరాట కేంద్రాలను సందర్శిస్తూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా జూన్ 21వ తేదీన హనుమకొండ నగరంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. జూన్ 19వ తేదీన తహసిల్దార్ కార్యాలయం ముందు ఇండ్లు లేని పేదలతో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే జులై 3వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. పాలకవర్గాలు అధికారులు ఇల్లు లేని పేదల పట్ల సానుకూలంగా ఉండాలని కోరారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని అన్నారు. జీవో 58 ప్రకారం నివాసం ఉంటున్న స్థలంలో పట్టాలు ఇచ్చి పక్కా గహాలు కట్టి ఇవ్వాలని కోరారు.

ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో రెండో విడత ఓటర్ నమోదు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఓటర్ జాబితాపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు కార్యక్రమంపై 25 ప్రశ్నలతో కూడిన గూగుల్ స్ప్రెడ్షీట్ ఆన్లైన్ క్విజ్ ను నిర్వహించారు. ఈ క్విజ్ ద్వారా చాలామందికి సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ మన రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వ హిస్తుందని సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. రెండవ విడత



ఓటర్ నమోదు కార్యక్రమం కోసం బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూన్ 23 నాటికి పూర్తి చేయాల్సి ఉందని, ఇప్పటికి కొన్ని మండలాల్లో చాలా తక్కువ మొత్తం లో ఇంటింటి సర్వే జరగడం పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించి పోలింగ్ కేంద్రాల వారిగా నివేదికలను ఈఆర్ఓ నెట్ ద్వారా సమర్పించాలన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రెండో విడత ఓటర్ జాబితా రూపకల్పనచేయాలన్నారు. ఇందులో సర్వీస్ ఓటర్లు, తొలగించిన ఓటర్ల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ పై దృష్టి సారిం చాలని అన్నారు. జిల్లాలో ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాల, వారికి అందించిన నోటీసులు, తదితర పూర్తి సమాచారం సిద్ధం చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా సేకరించిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో నమోదు చేసేలా చూడాలని తదితర అన్ని కార్యక్రమ వివరాలు తెలియజేయాలన్నారు. బూత్ స్థాయి అధికారులకి, వీఆర్వోలకు ఓటరు జాబితా రూపకల్పన ఏరోనేట్ 2.0, బీఎల్ఓ యాప్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఆర్డిఓ శ్రీనివాస్, ఆరు మండలాల తాసిల్దార్‌లు, డిటిలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీరువా బహూకరణ



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుశాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన అబ్బేంగుల శ్రీకాంత్ గురువారం పాఠశాల ఉపాధ్యాయులకు బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తన వంతు సాయంగా బీరువాను బహుకరించడం సంతప్తిగా ఉందన్నారు. పాఠశాల అభివద్ధికి, దాతలు ముందుకు వచ్చి అభివద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐలయ్య, వార్డు సభ్యులు ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు బండారు శంకరయ్య నాన్న వేని కుమార్, నందికొండ దేవేందర్ రెడ్డి, గ్రామస్తులు తిరుపతి రెడ్డి, కిషన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఓటర్ నమోదు కార్యక్రమం చేట్టాలి : తాసిల్దార్



నవతెలంగాణ-వాజేడు

ఓటర్ల నమోదు, ఓటర్ కార్డులలో తప్పు ఒప్పులను సరిచేయుట, తొలగించేందుకు ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం భద్రాచలం నియోజకవర్గ రెవెన్యూ డివిజనల్ అధికారి రత్న కళ్యాణి, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వాజేడు మండలం లోని బూత్ లెవల్ ఆఫీసర్లకు బూత్ లెవల్ రిజిస్టర్లు అందజశారు. ఇంటింటికి ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టాలని వాజేడు తహసీల్దార్ సర్వర్ పాషా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు, బూత్ లెవల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



17న గిరిజన భవనానికి శంకుస్థాపన

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జూన్ 17న భూపాలపల్లి జిల్లాలో గిరిజన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని, దానికి అవసరమైన ఏర్పాటు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గిరిజన భవన నిర్మాణానికి కేటాయించిన ఎకరం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 17న నిర్వహించు గిరిజన ఉత్సవ కార్యక్రమం సందర్భంగా గిరిజన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లిలో గిరిజన భవన నిర్మాణానికి ప్రభుత్వం కృష్ణ కాలనీలో సర్వే నెంబర్ 252లో ఎకరా స్థలం కేటాయించిందని తెలిపారు. ఆ స్థలాన్ని చదును చేపించాలని సూచించారు. గిరిజన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం అక్కడే గిరిజన నాయకులు, ఉద్యోగులు, ప్రజలు దాదాపు 600మందితో నిర్వహిస్తామని, దానికి అవసరమైన పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సిఈఓ రఘువరన్, భూపాలపల్లి తాసిల్దార్ ఇక్బాల్ సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

బొబ్బ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని దుంపెల్లిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నోట్ బుక్స్‌లు, కంపాక్స్‌బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కాంతారావు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన బొబ్బ ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ్ రెడ్డి వారి కుమార్తె, హైదరాబాద్ చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఏటా స్థానిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్నారని అన్నారు. పాఠశాల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజయ్ రెడ్డి మాట్లాడుతూ తమ పుట్టి పెరిగిన గ్రామానికి ఆర్థిక సహాయం చేయడంలో సంతోషం ఉందని అన్నారు. ఆట వస్తువులు ఇతరత్రా పాఠశాలకు అవసరమైన వస్తువులను సమకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న, పిఎసిఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూది రెడ్డి జనార్ధన్ రేడ్డి, సర్పంచ్ భూక్య వాణి రాజు నాయక్, ఉప సర్పంచ్ కట్ల జనార్ధన్ రెడ్డి, బొబ్బ ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీరాములు ప్రధానోపాధ్యాయులు కే.చంద్రారెడ్డి ఉపాధ్యాయులు పాడియా తులసీరామ్, భూక్య హరిసింగ్, సుప్రజ పద్మ, పి రాజు, సంజీవరాణి, శోభ ,ఎండి మసూల పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని జాతీయ బిసి సంఘం భూపాలపల్లి జిల్లాప్రధాన కార్యదర్శి విజగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ప్రత్యేక తెలం గాణ కోసం రాష్ట్ర ప్రజలు సకల జనుల సమ్మె చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగాలు కావాలని, ప్రపంచ భారతదేశానిని ప్రజల కష్టాలు తెలియజేసిన జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో వారు కూడా ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వెనుకబడి ప్రాంతంలో కొన్ని సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజల కష్టాలు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వానికి పత్రిక ద్వారా తెలియజేస్తున్నారన్నారు. జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతం మహాదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మలహర్‌రావు, కాటారం మండలాల్లో జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు,హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు.



17న ఖమ్మం పల్లి- తాడిచర్ల బ్రిడ్జి ప్రారంభోత్సవం : బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల 17న ఖమ్మంపల్లి –తాడిచర్ల బ్రిడ్జి ప్రారంభోత్సవం ఉంటుందని, ముఖ్య అతిథులుగా మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ హాజరవుతారని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పుట్ట మదన్న అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు గురువారం పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మలక సూర్య ప్రకాష్ రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోన శ్రీనివాసరావు, మండల నాయకులు కోటి రవి గౌడ్, మండలాధికార ప్రతినిధి కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మల్కా రాజేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు గుమ్మడి రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు చమరగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. వెంకటాపూర్ మండలంలోని ఉమ్మడి బుర్గు పేట గ్రామం లోని అందుగుల మీది,తిమ్మాపూర్, భుర్గు పేట గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దుగ్యాల రత్నాకర్ రావు, మాజీసర్పంచ్ మేకల రాజమౌళివార్డు సభ్యులు నీలాల కృష్ణ లీలా జనుబాల అఖిల్, వేల్పుల శ్రీను,గొర్రె రాజయ్య,జేష్ఠ శంకర్ రమేష్‌తోపాటు సుమారు 80మంది, అలాగే భూపాలపల్లి మండలం ములుగు నియోజక వర్గ పరిధి పెద్దాపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పొడాల కుమార్,గౌడ సంఘం అధ్యక్షులు ముల సాయిలు,ముక్కెర రాజు,గట్టు రవి,గుండ బోయిన చిన్న రాజు,మద్దెల అరుణ,మర్కా లక్ష్మితో పాటు 100 మంది బీఆర్ఎస్ నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి గురువారం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క



మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర యేండ్ల కెసిఆర్ పాలనలో ఏ ఒక్క పేదవాడికి చేసింది ఏమి లేదని అన్నారు. అమలు కానీ హామీలు పనికి రాని కబుర్ల తో కాలం వెళ్లదీస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. ఎన్నికలు రాగానే అందరూ వస్తారని, కల్లిబోల్లి మాటలు చెపుతారని వాటిని నమ్మవద్దు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు. తెలంగాణ ఇచ్చింది.. ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఫీజు రియబర్స్ మెంట్, ఉపాధి హామీ తదితర వాటిని తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మండలానికి ఒక్క జూనియర్ కాలేజి, గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలు మారుమూల గ్రామాలకు బస్ సౌకర్యం, రోడ్ల విస్తరణ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు రావడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతర వేణి కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్,మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సుక్రు,గ్రామ కమిటీ అధ్యక్షులు మమిండ్ల రాజు, స్థానిక సర్పంచ్ చేద సరంగం,ఎంపీటీసీ బానోత్ భాస్కర్,ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు వంగ రవి యాదవ్,సహకార సంఘం డైరెక్టర్ లు భీం రావ్,గండ్ర కోట మధుకర్,జిల్లా నాయకులు శ్యామల జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెంకట్రావుపల్లి, చిట్యాల లోని కాల్వపల్లి వాగుల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలని టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలను జిల్లా కలెక్టర్ వెంటనే అమలు చేయాలన్నారు. గ్రామాల్లో ఒకటి రెండు ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వని ప్రభుత్వ అధికారులు నిత్యం వందలాది లారీల్లో మాత్రం ఇసుక తీసుకుపోవడానికి అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిసిలేట్ షన్ పేరుతో నడుస్తున్న అక్రమ ఇసుక క్వారీలను రద్దు చేయాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ మే 31 న మధ్యంతర ఉత్తర్వుల ద్వారా జిల్లా కలెక్టర్ ను ఆదేశించినప్పటికీ అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందన్నారు. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ లో దాఖలైన పిటిషన్ సంఖ్య 68/2023లో మే 31న మధ్యంతర ఉత్తర్వులనిస్తూ మానేరు, గోదావరి నదులలో 14 చోట్ల ఇసుక రీచ్ల ఏర్పాటుకు అనుమతించిన ప్రొసీడింగ్స్ ను రద్దు చేసిందని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులను గౌరవిస్తూ రైతుల భవిష్యత్తును అగమ్య గోచరంగా మారుస్తున్న ఇసుక తవ్వకాలను చేపట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణా ఆపేంతవరకు ధర్నా రాస్తారోకోలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్ యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య ప్రధాన కార్యదర్శులు దాసరపు సాధానందం, పొన్నం సాంబయ్య, గోనే పల్లి సంపత్, మండల కోశాధికారి కిరణ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్, మండల నాయకులు మంద నరేందర్, బోల్లికొండ చిన్నరాజయ్య, స్వామి, మొగిలి, సుధాకర్, అల్లం ఓదెలు, దయాకర్, రెడ్డి రాజు, రాజు,మచ్చ ప్రభాకర్, నూనేటి రమేష్, నానవేణి రాజు, పండుగ అనిల్, అల్లం సతీష్, రమేష్, పండుగ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లె ప్రగతి సంబరాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పల్లె ప్రగతి కార్యక్రమంతో పచ్చదనం పరిశుభ్రతతో సరికొత్తగా గ్రామాలు కనబడుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలం లోని బుస్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవ గ్రామసభ ఏర్పాటు చేశారు. ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి హరిబాబు, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్‌తో కలసి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రగతి బాటలో బుస్సాపూర్ గ్రామపంచాయతీ పయనిస్తుందని అన్నారు. పల్లె ప్రగతి కింద గ్రామానికి ప్రభుత్వం రూ. 22లక్షల7వేలు మంజూరు చేయగా గ్రామాబివృద్ధికి వినియోగించినట్టు తెలిపారు. ఎంపీపీ శ్రీనివాస్ రెడ జెడ్పిటిసి హరిబాబు, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ట్రాక్టర్, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ,నర్సరీ, పల్లె ప్రకతి వనం ఏర్పాటు చేసుకున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, దేశంలో మరే రాష్ట్రంలో గ్రామాలలో ఇలాంటి వసతులు లేవన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి సత్కరించి 2 జతల దుస్తులు అందజేశారు. అనంతరం మచ్చపూర్‌లో రూ.20 లక్షల అంచనాతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. డీఈవో పానిని, కో ఆప్షన్ మేంబర్ బాబర్, ఎంపిటిసి చాపల ఉమదేవి, తాహాసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, బుస్సాపూర్ సర్పంచ్ శ్రీలత చంద్రయ్య, మచ్చాపూర్ సర్పంచ్ రవీందర్ రెడ్డి, బుస్సాపూర్, మచ్చాపూర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు : దేశాభివృద్ధిలో గ్రామాల అభివృద్ధి కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వెంకటాపూర్ మండలం నల్లగుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం తెలంగాణపల్లె ప్రగతి దినోత్సవంలో ఏర్పాటు చేసిన గ్రామసభలోఆయన పాల్గొని మాట్లాడారు. పల్లె ప్రగతి కార్యక్రమం గ్రామాల స్వరూపాన్ని పూర్తిగా మార్చిందని అన్నారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్ ,ట్యాంకర్, ట్రాలీ ఏర్పాటు చేసి ప్రతిరోజు చెత్త సేకరణ చేయడంతో ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వ చర్యలతోపాటు ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమని అన్నారు. అనంతరం పారిశుధ్య సిబ్బందిని సత్కరించి దుస్తులు పంపిణీ చేశారు.డిపిఓ వెంకయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలో పల్లె ప్రగతి సంబరాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. బుర్రకాయల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయానికి డిఆర్డిఓ పిడి పురుషోత్తం హాజరై పలువురుని సన్మానించారు. బుర్రకాయల గూడెం సర్పంచ్ కాలియా రజిత బాబు, గణపురం సర్పంచ్ నారాగాని దేవేందర్ గౌడ్. సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కర్కపల్లి పొట్ల నగేష్. సీతారాంపురం రామంచ భద్రయ్య, కొండాపురం మామిడి రవి, బుద్దారం గండ్ర ఆగంరావు, గాంధీనగర్ మాధవ్ మమత సుధాకర్, మైలారం నల్లాని అరుణ తిరుపతిరావు, నగరంపల్లి కుమారస్వామి, బసవరాజుపల్లి చెరుకు కుమార స్వామి, అప్పయ్యపల్లి ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి. పరశురాంపల్లి తాళ్లపల్లి మంజుల భాస్కరరావు ఆధ్వర్యంలో పల్లె ప్రగతి సంబరాలు జరుపుకున్నారు. ముందుగా గ్రామాలలో ర్యాలీ తీసి జెండా ఆవిష్కరించారు. చెల్పూర్ రెండవ ఎంపిటిసి చెన్నూరి రమాదేవి మధూకర్, ఉపసర్పంచ్



పోతర్ల అశోక్, ఎండియా రజియా, ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఏపీఓ హరిచంద్ర రెడ్డి, కార్యదర్శులు విజేందర్ హేమంత్ అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలంలోని బొమ్మపూర్ ఎల్కేశ్వరం సూరారం సర్పంచులు పద్మా రవీందర్ రెడ్డి మల్లక్క నాగుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పల్లె ప్రగతి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి తర్వాత గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు. పల్లె ప్రకృతి దినోత్సవం సందర్భంగా ప్రోత్సాహకంగా బహుమతి అందజేశారు. అనంతరం ర్యాలీ తో పల్లె ప్రకృతి వనానికి వెల్లారు. కంపోస్ట్ షెడ్ లోని సేంద్రీయ ఎరువులను సర్పంచుల ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. అనంతరం వణంలోని చెట్ల మధ్య భోజన కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నైన్ పాకలో రక్తదాన శిబిరం

చిట్యాల : తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని గిద్దె ముత్తారం, నైన్ పాకలో సర్పంచ్ తొట్ల లక్ష్మీఐలయ్య ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. కొత్తపేట, లక్ష్మీపురం తండా, చల్లగరిగ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటించి నూతన గ్రామపంచాయతీ భవనాలకు భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేశారు. పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాంబాబు, ఎంపీడీవో రామయ్య, ఎంపీఓ రామకృష్ణ, ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : గోవిందరావుపేట గ్రామ పంచాయతీలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామ ప్రజలు ,మహిళలు కోలా టాలతో, బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జపీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మి జోగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామ సభ నిర్వహించగా కార్యదర్శి శంకర్ గ్రామ అబివృద్ధి నివేదిక చదివి వినిపించారు. పంచాయితీ సిబ్బందిని సన్మానం చేశారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రైతులకు కంపోస్ట్ ఎరువుల ప్యాకెట్లు అందజేశారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి హర్షద్,కార్యదర్శి శంకర్, ఉపసర్పంచ్, హనుమంతరావు, వార్డ్ మెంబర్లు, మహిళా వివోలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

వాజేడు : మండలం లోని వాజేడు నాగారం, మొరుమూరు, పెద్ద గొల్లగూడెం గ్రామ పంచాయతీ లలో పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ములుగు కళాకారుల చేత కళాజాత నిర్వహించారు. వివిధ రకాల క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేశారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. పల్లెప్రకతి కార్యక్రమంపై ఆయా పంచాయతీల పరిధిలో ర్యాలీలు నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ (డీసీఓ)సర్దార్ సింగ్, తహసీల్దార్ సర్వర్ పాషా, ఎంపీడీఓ విజయ, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, మొరుమూరు సర్పంచ్ పూసం నరేష్, జెజ్జరీ మేనక,నాగారం ఉప సర్పంచ్ సతీష్, కార్యదర్శులు చాట్ల ప్రభాకర్, చెడెం నరేష్, శిరీష, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ మండలం లోని మచ్చాపూర్ గ్రామంలో గురువారం నూతన గ్రామపంచాయతీ నిర్మాణం మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా బంజరు దొడ పక్కన ఉన్న స్థలంలో భవన నిర్మాణం కోసం శంకుస్థాపన భూమి పూజ చేశారు. గ్రామంలో సర్పంచ్ రేగురు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేసి గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు. ఉట్ల మంజుల, రేగురి మోహన్ రెడ్డి, దరిపెల్లి మహేందర్, సన్మానం చేసి బహుమతులు ఇచ్చారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ములుగు జిల్లా గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి తుమ్మల హరిబాబు, ఎమ్మార్వో రాజ్ కుమార్ అల్లం, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, వార్డ్ నెంబర్ లెంకల రమేష్, పథ్వీరాజ్ ఉట్ల ,పున్నం అజయ్ కుమార్, ఉప సర్పంచ్ బూరుగుల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా గురువారం సర్పంచ్ శ్రీపతిబాపు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి పల్లె ప్రగతి రథాలతో ర్యాలీ నిర్వహించారు. పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటికను సందర్శించారు. నాలుగేండ్లలో పల్లె ప్రగతిలో చేపట్టిన పనులు, సాధించిన విజయాల బ్రోచర్‌ను గ్రామ సభలో కార్యదర్శి సమ్మయ్య చదివి వినిపించారు. గ్రామ పంచాయతీ నుండి తయారైన వర్మికంపోస్ట్ ఎరువును వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి కొనుగోలు చేశారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన ఇనుగుల మధునయ్య,కొయ్యల పోచక్క,రమాదేవిలను సన్మానించడం తోపాటు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు. సఫాయి కార్మికుల జీతాలు నాడు మునుపెన్నడూ లేనంతగా నేడు మూడింతలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. గ్రామస్థులందరూ కలిసి కట్టుగా పనిచేస్తేనే ఆదర్శ గ్రామం అవుతుందన్నారు. రోడ్డుపై పడిన ఇసుక,మట్టి తొలగించక పోతే,గ్రామ పంచాయతీ నోటీసు ఇచ్చి మేమే తొలగిస్తామని,అందుకు అయ్యే ఖర్చును ఇంటి యజమాని మీద వేసి ఇంటి పన్ను తో పాటు వసూలు చేయాలని తీర్మానించినట్టు తెలిపారు. పల్లె ప్రగతి ద్వారా రూ88.47లక్షల నిధులు వచ్చాయని, రూ.84.05 లక్షల అభివృద్ధి పనులు చేశామని అన్నారు. జడ్పీటీసీ గుడాల అరుణ, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ, ఎంపిఓ ప్రసాద్, ఏఈఓ ధర్మేంధర్,కార్యదర్శి సమ్మయ్య,పంచాయతీ పారిశుధ్యం స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు స్వరాజ్య లక్ష్మీ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కలికోట దేవేందర్, మాజీ చైర్మెన్లు పోత వెంకటస్వామి, గుడాల కష్టమూర్తి, బాపురావు, వార్డు సభ్యులు వెంకటస్వామి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.















ఆగ్రోస్ సేవలు వినియోగించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి సంతోష్
ఆగ్రో స్ ఆధికారి దోయిపడి శ్రీధర్

నవతెలంగాణ - ములుగు

రైతు సేవలో తెలంగాణ ఆగ్రోస్ మంచి సేవలందిస్తున్నాయని, రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం సంతోష్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ఆగ్రోస్ కార్పోరేషన్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకులతో 2023-24 వానా కాలం సీజన్ ప్రారంభం సందర్భంగా యాక్షన్ ప్లాన్ లో భాగంగా ములుగు మండల వ్యవసాయ శాఖ అధికారి సంతోష్ అవగహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. ఏ ఆర్ఎస్కె నిర్వాహకులకు సీజన్‌కి ముందస్తు ప్రణాళికతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచుకొని జిల్లా రైతాంగానికి నాణ్యమైన సేవలు అందించాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్ తగిన విధంగా మెయింటైన్ చేయాలని తెలిపారు. అనంతరం తెలంగాణ ఆగ్రోస్ అధికారి దోయిపడి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఆగ్రోస్ కేంద్రాలు మండలానికి రెండు లేదు మూడు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, వాటికి తాము నాణ్యతలో పేరుగాంచిన కంపెనీలతో ఒప్పందం చేసుకొని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, తెలంగాణ సిరి(సిటీ కంపోస్టు), ఆర్గానిక్ (ప్రొడక్ట్), టార్పలిన్లు, స్ప్రేయర్స్, డ్రోన్స్, రోటవేటర్లు ఆగ్రోస్ కేంద్రాలకి సరఫరా చేస్తున్నామన్నారు. తద్వారా నాణ్యమైన సరుకులు రైతులకు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ సూపర్వైజర్ తరుణ్, మండల ఏఈఓ దీపక్, జిల్లాకి సంబంధించిన ఏఆర్ఎస్కె నిర్వాహకులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లిలో ఇల్లులేని నిరుపేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్రకమిటీ సభ్యులు పరికరాల భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని బ స్టాండ్ కూడలి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని, 51 మంది నిరుపేదల జాబితాను డీటీ భద్రునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు సంగాల అనిత, సరిత, ధైనంపల్లి కవిత, గీత, జీడిమడ్ల స్నేహ, పూల, మహిళలు పాల్గొన్నారు.

యువతకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-చెన్నారావుపేట

బిఆర్ఎస్ యువతకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బాపునగర్ తండా, హౌస్లతండా, నంబర్ త్రీ కాలనీ, నందిగడ్డ, కంది గడ్డ తండాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి మాజీ ఎంపీపీ జక్కా అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని మండలంలోని అవసరమైన సదుపాయాలు యువతలో నైపుణ్యం కలిగించుటకు కావలసిన అవసరాలపై కృషి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మేఘ్య నాయక్, లింగ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

18ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి

జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

18 ఏళ్లు నిండిన యువతి,యువకులు ఓటు నమోదు చేసుకోవాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.గురువారం ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో బీఎల్‌వో సూపర్‌వైజర్‌లతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ మాసం వరకు 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. బీఎల్ఓ సూపర్ వైజర్ లు, బీఎల్ఓలు నమోదును ప్రోత్స హించాలని, ఫామ్-6 సంబంధ పెండింగ్ లను 6 రోజుల్లో క్లియర్ చేయాలని, నగరంలోని ఆయా పోలింగ్ బూత్‌ల వాస్తవ పరిస్థితుల సమాచారాన్ని తెలి యజేయాలని ఈసమాచారాన్ని ఎన్నికల కమిషన్ కు అందజేయడం జరుగుతుందని, ఎక్కువ ఓటర్లుగా నమోదయ్యే ప్రాంతాల్లో ఓటరు నమోదు సంబం ధిత సమాచారంను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించుకొని అభ్యర్థులతో నిర్ధారణ తీసుకోవాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ తహశీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు బేడీల పట్ల రైతు సంఘం ఆగ్రహం

నవతెలంగాణ-ఐనవోలు

రైతే రాజు అన్న పాలకులు రైతులకు బేడీలు వేయడం ఏందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు అన్నం పెట్టే రైతులకు బేడీలు వేసి కోర్టుకు తీసుకు రావడాన్ని తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ ఐనవోలు మండల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భువనగిరిలో రైతుల భూములు బలవంతంగా సేకరణ చేసి రీజినల్ రింగ్ రోడ్డు చేయాలని చూస్తుంది. భూములు కోల్పోతున్న రైతులు మే 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం తమ భూముల రక్షణ కోసం ఆందోళన చేశారు. ప్రభుత్వం రైతులను అరెస్టు చేసి నాన్ బేలబుల్ కేసుపెట్టి వారిని జైలులో తోయడం ఏమిటని తెలంగాణ రైతు సంఘం ఐనవోలు మండల అధ్యక్ష కార్యదర్శులు మడిగే నాగరాజు మేకిరి మోహన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నడిబొడ్డున రోడ్డుపై గత ఏడాది ఆందోళన చేస్తే 750 మంది రైతులను చంపిన చరిత్ర బీజేపీ, రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల పేరుతో మీటింగులు పెట్టి రైతు ప్రభుత్వాం అని చెప్పుకుంటూ రైతులపై లాఠీచార్జీలు చేసి, కేసులు పెట్టడం అంటే ఇదేనా రైతు ప్రభుత్వం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని, భూమి కోల్పోతున్న రైతులు ఏమి కోరుకుంటారో అది అమలు చేయాలని డిమాండ్ చేశారు.

18 న ప్రజా సంఘాల సమావేశం

జూన్ 18న ఉదయం 9 గంటలకు ఐనవోలు మండల కేంద్రంలో అన్ని ప్రజాసంఘాల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏం చుక్కయ్య, చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కే లింగయ్య. గొర్రెలు మేకల పెంపకదార సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బండి పర్వతాలు హాజరవుతున్నారు. ప్రజాసంఘాల మండల అధ్యక్ష కార్యదర్శులు హాజరు కావాలని నాగరాజు కోరారు.

అర్థరహిత ఆరోపణలు చేస్తే గుణపాఠం తప్పదు



నవతెలంగాణ-పరకాల

బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ములుగురి బిక్షపతి స్థాయిని మరచి మాట్లాడితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని దళిత బంధు కోఆర్డినేటర్, బీఆర్ఎస్ సమన్వయ కమిటీ నాయకులు సోద రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు మడికొండ శీను, మున్సిపల్ వైస్‌చైర్మన్ రేగురి జైపాల్‌రెడ్డిలు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డిపై అసత్యపు ప్రచారాలు చేస్తూ అబండాలు మోపితే సహించబోమన్నారు. ఇటీవలి కాలంలో జూన్ 13,14,15తేదీల్లో పట్టణంలోని దామరచెరువులో సంబంధిత శాఖ అధికారులచే చలివాగు సమీపంలో మోడల్ స్మశానవాటిక నిర్మించుటకు మొరాన్ని అనుమతి తీసుకొని తరలిస్తున్న క్రమంలో బిజెపి,కాంగ్రెస్ నాయకులు అడ్డు కొని రాద్ధాంతం చేయడం రాజకీయ పనికిమాలిన చర్య అని ఎమ్మెల్యేపై దురుసు మాటలు మాట్లాడినా, చిల్లర రాజకీయాలు చేసినా టిఆర్ఎస్ నాయకుల సత్తాఏంటో బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మడికొండ సంపత్, మొగిలి రాజు, సదానందం గౌడ్, రఘుపతిగౌడ్, అనిల్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపిటిసిలు షేక్ యాకోబ్బి మౌలానా, సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, వెన్ను శతి పూర్ణచందర్, గ్రామపార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం గౌడసంఘం మండల అధ్యక్షుడు రంగు జనార్ధన్‌గౌడ్‌కు రూ. 1లక్షవిరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

దాల్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం కేంద్రంలో రూర్బన్ పథకం కింద ఐకెపి మహిళా సంఘాలకు మంజూరైన దాల్‌మిల్‌ను వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు.అనంతరం మహిళా సమైక్య వారు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్‌ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సంపత్‌రావు, డీపీవో కల్పన, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, సీసీ కాంతయ్య, సుధాకర్, రమాదేవి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించిన మేయర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కొత్తవాడ లోగల దిషత్రంజీ చేనేత పారిశ్రామిక సహకార సంఘం (పెద్దసంఘం) సభ్యులతోవీవర్స్, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాల ఏర్పాటు, కేటీఆర్ పర్యటన సంబంధిత అంశాల పై సభ్యులతో నగర మేయర్ గుండు సుధారాణి చర్చించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుపనులను క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి మేయర్ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో బల్దియా ఈఈ శ్రీనివాస్, డీఈ సారంగం, ఏఈ సతీష్ పాల్గొన్నారు.

ఉద్యమకారుని కుటుంబాన్ని పరామర్శ

నల్లబెల్లి : వికలాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించిన విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ తల్లి అనసూర్య అనారోగ్యంతో ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ ఉద్యమకారుల ఆకలి కేకల ఫోరం కన్వీనర్ బోట్ల పవన్, కో కన్వీనర్లు వేముల రాజు, బత్తిని మల్లయ్య, మాలోతు నముకు, యనమల నరసయ్య రవి, ఐలయ్య, సత్యం, ప్రజా సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, ఆకుల సాంబరావు, ప్రతాప్, దయాకర్, రాజ్ కుమార్,ఆధ్వర్యంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తెలంగాణలో పల్లెలు సస్యశ్యామలం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ రాష్ట్రంలో పల్లెలను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముఖ్యఅతిథిగా మండలంలోని గట్టికల్, పెర్కవేడు గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్, తెలంగాణతల్లి విగ్రహాలకు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు కానీ విని ఎరుగని రీతిలో అభివద్ధి చెందని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమాలతో ప్రతిపల్లెలో సకలసౌకర్యాలు ఏర్పడ్డాయి అన్నారు. ప్రతీగ్రామంలో స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనం, నర్సరీ తదితర ప్రగతిపనులు చేపట్టి పూర్తి చేసినట్లు వివరించారు. గ్రామాలో పూర్తిస్థాయిలో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేచేసిన్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి కోట్ల రూపాయల నిధులు సమకూర్చి అభివృద్ధికి పునాదులు వేసినట్లు వ్యాఖ్యానించారు. మిషన్ భగీరథపథకంతో శుద్ధమైన త్రాగునీరును అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటిసి రంగు కుమార్, ఈ కార్యక్రమంలో సర్పంచులు తారశ్రీ రాజబాబు, వనజ, ఎంపీటీసీ బండి రాజబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నాల శ్రీనివాస్, బొమ్మెర వీరన్న, బాషబోయిన సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ ఎక్కి నడిపించారు.అనంతరం ఆయన మాట్లాడారు.పల్లె ప్రగతి కార్యక్రమంతో రాష్ట్రం మరింత పచ్చదనం పరిశుభ్రత తో కూడిన రాష్ట్రంగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగుకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్,మాజీ ఎంపీపీ రంగు రజిత, బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ,యువ నాయకులు చిన్నపెల్లి అజయ్,ప్రశాంత్, కళ్యాణ్, రఘు, రామకష్ణ, హరీష్, రోహిత్, వినయ్, నిఖిల్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లను సత్వరమే ప్రారంభించాలి

వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-సుబేదారి

త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అన్నిఏర్పాట్లను సత్వరమే ప్రారంభించాలని వరంగల్ సీపీ ఏవీ. రంగనాథ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో సీపీ రంగనాథ్, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ కలెక్టర్ ప్రవీణ్యతో కలిసి ఎన్నికల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎంతో దూరంలో లేవని, అధికారులు ముందుగానే పూర్తిస్థాయి సన్నాహాలు ప్రారంభించాలన్నారు. సమిష్టిగా కృషి చేసి వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 100 శాతం ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులదే కీలక పాత్రఅన్నారు. ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టుల ఏర్పాటుతోపాటు ఎన్నికల సిబ్బందిని సమాయత్తంచేయాలన్నారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్‌తక్కువ జరిగిన,నమోదైనప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకో వాలని అన్నారు. సమస్యాత్మకప్రాంతాల్లో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి ప్రణాళిక రూ పొందించాలన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సృష్టించే విధంగా సోషల్ మీడియాలో వచ్చేతప్పుడు ప్రచారాలు సకాలంలో తి ప్పికొట్టే విధంగా సోషల్ మీడియా బృందాలను ని యమించాలన్నారు.

ఎన్నికలనిర్వహణలో ప్రజలకు ఖచ్చితమైన, ప్రామాణికమైన సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత అన్నారు. ఎన్నికల్లో వివిధ పిర్యాదులను స్వీకరించడానికి ఎన్నికల టోల్‌ఫ్రీ నెంబర్ 1950 కే టాయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే నియోజకవర్గాలను ఆధారంగా లిస్ట్‌లను రూపొందించాలని సూచించారు. అక్రమ మద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఈ మేరకు మద్యంవ్యాపారులతో అవగాహన కార్యక్రమల ను ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ అధికారులకి సూ చించారు. ఎన్నికల పారదర్శకంగా నిర్వహించడానికి ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేకడ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎన్నికలలో పోలింగ్‌శాతాన్ని పెంచడానికి ఇప్పటినుంచే ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఎస్సి,ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు ఓటింగ్‌లో పాల్గొనే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో హనుమకొండ వరంగల్ అదనపు కలెక్టర్లు సంధ్య రాణి, అశ్విని తానాజీ, డిఆర్వో వాసు చంద్ర, పరకాల ఆర్డీవో రాము, తహసీల్దార్లు రాజకుమార్, కిరణ్ కుమార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి : కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర పురపాలక, ఐటిశాఖ మంత్రి కేటీ ఆర్‌ఈ నెల 17న నగరంలోనీ వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివిధఅభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థా పనలు నిర్వహించనున్న వేళ వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.గురువారం బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పర్యటించు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంజీఎం కూడలి, గోపాల స్వామి టెంపుల్ ఏరియా,దేశాయ్‌పేటలోని జర్నలిస్ట్ కాలనీ, మండి బజార్, వరంగల్ చౌరస్తా, వరంగల్ పోస్ట్ ఆఫీస్ కూడలి, వరంగల్ బస్ స్టాండ్, ఉర్సుఎస్‌టీపీ ఉర్సు రంగలీల మైదాన్, ఉర్సు దర్గా ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ లక్ష్మీ మెగా టౌన్షిప్ ప్రాంతంలో చెత్త కుప్ప లను తొలగించా లని,వరంగల్ చౌరస్తా ప్రాంతంలో ఫోటో ఎగ్జిబీషన్ ఏర్పాటు చేయాలని, పోస్టాఫీసు కూడలి వద్ద ఆగిఉన్న నీటిని తొలగించేలా చూడాలన్నారు.

ఎస్‌టీపీ వద్దగోడలపై చిత్రించే పెయింటింగ్ సంబంధిత చిత్రాలను పరిశీలించిన కమీషనర్ ఇక్కడ ప్లాంటేషన్ చేయాలని అన్నారు. ఎస్ టీ పీ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని,ఉర్సు రంగలీల మైదానం లో ఉన్న డేబ్రిస్ సు తొలగింప జేయాలని ఈ సందర్భంగా శానిటేషన్ అధికా రులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కమిషనర్ అనిసూర్ రషీద్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సిటీప్లానర్ వెంకన్న, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీ హెచ్ఓ శ్రీనివాసరావు, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఎంహెచ్ ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల మానవత్వాన్ని చాటుకోవడమే గొప్ప లక్షణం

ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

రోగుల పట్ల మానవత్వాన్ని చాటుకోవడమే గొప్ప లక్షణమని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నర్సంపేట మండలం మగ్దుంపురం గ్రామానికి చెందిన అనాథ కోటరాజు హిమోఫీలియా వ్యాధితో బాధపడుతూ ఎంజీఎంలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన వరంగల్ హిమోఫీలియా సొసైటీ ప్రతినిధులు నరెడ్ల సుమన్, నరెడ్ల శ్రీనివాస్‌లు వారిమిత్రుడు అబ్బడి రామ కృష్ణ నుంచి సేకరించిన నిధులు రూ.10వేల చెక్కును హిమోఫీలియా బాధితుడు రాజుకు గురువారం ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేకర్ మాట్లాడుతూ ఇటువంటి రోగుల పట్ల దాతలు మానవత్వంతో సహకరించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు వీరిని ఆదర్శంగా తీసుకొని హిమోఫీలియా వ్యాధిగ్రస్తులకు తమవంతు సహాయ సహకారాలు అందించి మానవత్వం చాటుకోవాలని కోరారు. అనంతరం రాజు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ప్రజా సంఘాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీమాబాద్ 32 వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలో ఇంటింటా తిరిగి సర్వే ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ కన్వీనర్ మూడేళ్ల ఉపేందర్ ఐద్వా అధ్యక్షురాలు అప్పాజీ వాణి సమస్యల పై మాట్లాడుతూ ప్రజా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు నిత్యం సమస్యలతో పోరాడుతున్నారని సర్వేలో పేర్కొన్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ రకాల పెన్షన్లు, ఈఎస్ఐ, పిఎఫ్, కల్యాణ లక్ష్మి, దళిత బంధు, పారిశుద్ధ సమస్యలు, వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలు, వీధి కుక్కల సమస్యలు ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు కట్టలేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఎలక్షన్లో వాగ్దానాలు చేసిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇండ్ల కిరాయిలు కట్టలేక కరెంటు బిల్లులు కట్టలేక చాలీచాలని వేతనాలతో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారనీ ,బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్దూరి విజయ, విమల రా జు, రమ్య, విజయ, యాకూబ్ పాషా, భార్గవ్‌లు పాల్గొన్నారు.

44వ డివిజన్‌లో...

ప్రజా సమస్యలపై పాలకులకు పట్టింపు లేదని డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నాయని సమస్యల పరిష్కారానికి అవసరమైతే పోరాటాలు చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామసందీప్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు దాసర పు అనిల్ అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో భాగంగా 44వ డివిజన్లో ప్రజాసంఘాల ఐక్యవేక్షణ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వేను నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగావారు మాట్లాడుతూ బారాస ప్రభుత్వం చెప్పుతున్నట్లుగా డివిజన్లో ఏమి అభివద్ధి శూన్యమని అన్నారు ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, రేషన్ కార్డులో నూతన సభ్యులను చేర్చుకోవడం, కొత్త పెన్షన్లు రాకపోవడం, డబుల్ బెడ్ రూమ్ ఇంటి కల నెరవేరకపోవడం, నిరుద్యోగ సమస్య, పేదరికం అడుగడుగునా ఎవరిని కదిలించిన ఇవే సమస్యలు ఎదురవుతున్నాయని దీనిపైన పాలకులు స్పందించాలన్నారు. ప్రజా సమస్యలపై పాలకులు నిమ్మకు నేరెత్తిన ట్టు వ్యవహరించడం మంచిది కాదని దీనిపై ప్రజలు వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఇక నైనా ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సర్వేలో ఐద్వా రంగ సాయిపేట ఏరియా అధ్యక్షురాలు జ్యోతి, శాఖ కార్యదర్శిలు విజయ్ నాయక్, హరినాథ్, శ్రీనివాస్, బొంత సంపత్, రాజు, సునీల్, మౌనిక, రజిత, ఎండి.సైదులు, పాషా తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్యం కోసం సహకరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామాల్లో ఇంకా మెరుగైన పారిశుద్ధ్యం కోసం పంచాయతీ సిబ్బందికి గ్రామాల ప్రజలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి. సంధ్యారాణి అన్నారు. రాష్ట్ర దశాబ్దిఉత్సవాల్లో భాగంగా గురువారం ఆత్మకూర్ గ్రామ పంచాయతీలో పల్లె ప్రగతి దినోత్సవంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిస్థాయిలో జరగడానికి సిబ్బందికి ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో ముఖ్యమంత్రి ముందు చూపు, దార్శనికత తో గ్రామాల్లో ఈ తొమ్మిది సంవత్సరాల్లో అన్ని రకాలు గా అభివద్ధి చెందాయన్నారు. ఈరోజు గ్రామాలు సేంద్రీయఎరువు, పొడి చెత్త విక్రయాల ద్వారా ఆదాయం పొందుతున్నాయని అన్నారు. డీపీఓ జగదీశ్వర్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులతో గాంధీజీ కలలుకన్న గ్రామాలుగా మారాయని అన్నారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి గ్రామ పల్లె ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వైస్‌ఎంపిపి సుధాకర్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి, ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్, మండల స్థాయి అధికారులు ఏపీఎం లలితదేవి,ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మావతి,ఏపీఓ రాజిరెడ్డి,కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్టిపర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించారు. అంతకుముందు పల్లె ప్రగతి ప్రత్యేక గీతంతో గ్రామ పంచాయితీ నుండి బీసీ కాలనీ మీదుగా ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకల్లో మహిళలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు, గొల్లవాడ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ పేద కుటుంబానికి ఇంటి పట్టాలివ్వాలి

సీపీఎం నాయకులు మంద సంపత్




నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రతి పేదకుటుంబానికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. గురువారం 31 డివిజన్, జేపీ నగర్ ఎమ్మార్ భవన్‌లో పార్టీ సభ్యుల విస్తతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హనుమ కొండ సౌత్ మండల కమిటీ సభ్యులు కంచర్ల కుమారస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంద సంపత్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో గత 15 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పడుకొని జీవనం కొనసాగిస్తున్న నిరుపేద కుటుంబలకు 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీఇచ్చి నేటివరకు నెరవేర్చకపోవడంతో, గ్రామాల్లో ఉపాధి లేక పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి పొట్ట కూటికోసం పనులు చేసుకుంటూ అద్దె ఇళ్లలో కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, కంచర్ల కుమరస్వామి, నోముల కిషోర్, పసుల ప్రశాంతి, పల్లకొండ శ్రీకాంత్,రాజమ్మ, భారతి, పుల్లమ్మ, మనోహర్, కుమారస్వామి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్



నవతెలంగాణ-హన్మకొండ

విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతామని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హనుమ కొండలోని అంబేద్కర్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాషబోయిన సంతోష్ మాట్లాడుతూ విద్యారంగం సమస్యల పై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. ఓటు హక్కు లేదనే విద్యార్థులపై చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఓ, పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించి. ప్రభుత్వ అనుమతులేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలను వెంటనే మూసివేయాలని,ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టం గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, అనిల్, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి జెడ్పిటిసి భూమి పూజ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రంగాపురం గ్రామంలో దుర్గమ్మ గుడి ప్రహరి గోడ నిర్మాణానికి 5 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే పనులకు స్థానిక జడ్పిటిసి కేలోత్ సత్తెమ్మ గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జడ్పిటిసి నిధి నుండి గ్రామ అభివద్ధికి ఐదు లక్షల రూపాయల కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి వల్లూరి సైదులు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల కు అంతర్జాతీయ అవార్డు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ కి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన పల్లె ప్రగతి ఉత్సవాల్లో అంతర్జాతీయ ఉత్తమ అవార్డు మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, జగదీశ్వర్ రెడ్డిల చేతుల మీద నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, లు అందుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పనులు ,కార్యక్రమాలు నిర్వహించారు సర్పంచ్ స్వరూపరాణి భూపాల్ రెడ్డి పనితీరు కు నిదర్శనంగా మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు.మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తూకం లో మోసం చేస్తే కఠిన చర్యలు

తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి విజయ్‌కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తూనికల్లో, కొలతల్లో వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో కొలతలపై వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల కేంద్రం ఇంచార్జి డాక్టర్ వింజమూరు సుధాకర్ తో కలిసి మాట్లాడారు. వ్యాపారస్తులందరూ విధిగా తమ కాంటాలకు, లీటర్ పావులకు ప్రతి సంవత్సరం ముద్రణ చేయించుకోవాలని సూచించారు. అధికారులు తనిఖీ చేసినప్పుడు కాంటాలకు, పావులకు ముద్రణ లేకపోతే జరిమానా విధిస్తామని తెలిపారు. వినియోగదారులు గ్యాస్ కొనుగోలు చేసినప్పుడు సిలిండర్ తూకం సరి చూసుకోవాలన్నారు. బంకుల్లో డీజిల్, పెట్రోల్ పోయించుకున్నప్పుడు కొలతల్లో అనుమానం వస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. వ్యాపారస్తులు ఎంఆర్పిల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే అట్టి వారిపై భారీ జారిమానా తో పాటు శిక్షలు కూడా పడతాయని హెచ్చరించారు. వినియోగదారులు ఏదైనా కొనుగోలు చేసినప్పుడు విధిగా బిల్లును తీసుకోవాలన్నారు. బిల్లులు తీసుకోవడం వల్ల మోసాలు జరిగినప్పుడు వినియోగదారుల సమాచార కేంద్రానికి ఫిర్యాదు చేస్తే నష్టపరిహారం ఇప్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఫొటోఉంది.

తూనికలు కొలతల విభాగాల అవగాహన సదస్సు

ఐచ్చన్నపేట : తూనికలు కొలతల విభాగాల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు శ్రీనివాస్ విభాగాల ఇన్స్పెక్టర్ నల్లగొండ లు తెలిపారు. గురువారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పౌరసరఫరాల శాఖ కమిషన్ లీగల్ మెట్రాలజీ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్ ఆదేశానుసారం మనం రోజు వినియోగించే నిత్యవసర సరుకులు, పెట్రోల్ బంకుల్లో ఎలక్ట్రానిక్ ట్రూకాల్లో జరుగుతున్న మోసాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభార్డినేటర్ శ్రీలత, ఎలక్ట్రానిక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పల్లె ప్రగతి ప్రజల జీవన ప్రమాణాలను పెంచింది

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన పల్లె ప్రగతి ప్రజల జీవనం ప్రమాణాలను మెరుగుపరిచిందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు తండాలలో త్రాగునీరు ఉండేది కాదని, విద్యుత్ అంతరాయాలతో రైతులు అల్లాడి పోయేవారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుతో నాణ్యమైన 24 గంటల విద్యుత్, మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సౌకర్యాలు మెరుగుపడటం కష్టాలకు చెక్ పెట్టడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలను పారిశుధ్యంలో మెరుగుపరిచేందుకు పల్లె ప్రకతి వనాలు వైకుంఠధామాల అభివద్ధి, ట్రాక్టర్లు, ట్రాలీలు ట్యాంకర్లను సమకూర్చుకొని తడి పొడి చెత్త సేకరణలతో సెగ్రి గేషన్ షెడ్స్ డంపింగ్ యార్డ్స్ నిర్మించుకోవటమే కాక వ్యర్థాలను ఎరువుగా మార్చుకొని ఆదాయం సమకూర్చుకోవడం తెలంగాణకే చెల్లిందన్నారు. మానుకోట రూ.100 కోట్ల అభివృద్ధి తో పురోగతిలో ఉందన్నారు సంక్షేమ పథకాలకు దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిరునామా కాగా దానిని శాశ్వతంగా రూపకల్పన చేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావే అన్నారు. జలగం వెంగళరావు పరిశ్రమలు నెలకొల్పారని ఈ విధంగా ఒక్కొక్క ముఖ్య మంత్రి ఒక్కొక్క సంక్షేమానికి నిదర్శనంగా నిలిస్తే అన్ని సంక్షేమ పథకాలకు కేసీఆర్ నిలిచారన్నారు. పోలీస్ శాఖలో 33 శాతం రిజర్వేషన్లు, ఆరు శాతంగా ఉన్న గిరిజన ఉద్యోగాల రిజర్వేషన్లు 10 శాతం కు పెంచుకోవడం జరిగిందన్నారు. ఏడు శాతం అడవులు పెరిగినట్టుగా తెలియజేశారు. వేసవి వచ్చిందంటే సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటామని, అన్ని రంగాలలో అభివద్ధి సాధించడం తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నామన్నారు గతంలో కేంద్ర పథకాలకు 80 శాతం నిధులు ఉంటే 20 శాతం రాష్ట్రాలు భరించేవని నేడా పరిస్థితి లేదని కేంద్రమే 20 శాతం ఉంటే రాష్ట్రం 80 శాతం భరిస్తున్నదన్నారు. ప్రజల్లో చైతన్యం పెరిగిందని కొత్తగూడ మారుమూల మండలం లోని గిరిజనులు మొండ్రాయి గూడెంలో తమ గ్రామంలో 370 ఎకరాలకు పోడు పట్టాలు లభిస్తున్నాయని ఈ వేడుకకు అధికారులు రావాలని కోరడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలో మంచం పట్టిన మన్యం వంటి కథనాలతో వార్తలు వచ్చేవని నేడు వైద్యం ప్రజల చెంతకు వెళ్లిందన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ గ్రామపంచాయతీలు పారిశుద్ధ్యం మెరుగుపరచడంతో అంటూ వ్యాధులు దూరమయ్యాయని నేడు డయేరియా వంటి వ్యాధులు కనుమరుగయ్యాయన్నారు . మరో విశిష్ట అతిథి మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ పల్లె ప్రగతిని ప్రత్యక్షంగా ఆస్వాదించానన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు సాకారం దిశగా కొనసాగుతున్నదన్నారు. గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లుతున్నాయని త్రాగునీటిలోనూ, పారిశుద్ధ్యంలోనూ ప్రజల వెతలు తీరాయన్నారు. గతంలో సంవత్సరం ఆదాయం రూ.28 కోట్లు ఉండగా నేడు రూ.98 కోట్లకు చేరుకున్నదన్నారు. అనంతరం నర్సరీలు, పల్లె ప్రకతి వనాలు, వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా కంపోస్ట్ తయారీ, అవెన్యూ ప్లాంటేషన్, మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాచర్లను, వన సేవకులను పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌లు, ఎంపీలు, ఎంపీడీవోలు అతిథులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు పల్లె ప్రగతి పై చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయగా మంత్రి వీక్షించారు సమావేశ మందిరంలో పల్లె ప్రకతిపై వీడియో ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, తొర్రూరు జడ్పీటీసీ శ్రీనివాస్, బయ్యారం ఎంపీపీ మౌనిక, జిల్లా పంచాయతీ అధికారిని నర్మద, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, వాచర్లు పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పల్లెప్రగతి దినోత్సవంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అత్యధిక శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారని గ్రామాలు అభివద్ధి చెందితేనే దేశం అభివద్ధి చెందుతుందని భావించి, పట్టుకొమ్మలైన పల్లెసీమలు రాష్ట్ర ఏర్పాటుకు మునుపు మురికి కూపాలుగా, దయనీయమైన స్థితిలో ఉండేవని, జీపీలల్లో పారిశుద్యాన్ని నిర్వహించేందుకు కనీస సాధనాలు, సౌకర్యాలు లేకపోవడంతో గ్రామాలు అపరిశుభ్రతకు ఆనవాళ్లుగా మిగిలిపోయాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటుగా, సౌకర్యాలు మెరుగుపరిచారన్నారు. ప్రతీ నెలా రూ. 259 కోట్లతో 12769 పంచాయతీలకు విడుదల చేస్తున్నరన్నారు. దేశంలో 29 రాష్ట్రాల్లోకెల్లా ఎక్కడ లేనట్లుగా ప్రతీ గ్రామానికి నర్సరీ, వైకుంఠదామం, పల్లెప్రకతి వనం, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం, ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ వంటి సదుపాయాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. హరితహారం పేరిట 7.7శాతం గ్రీనరీ పెరిగిందన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు సుందరంగా తీర్చిదిద్దాయన్నారు. 2014-2022 వరకు 81 అవార్డులు సాధించగా, 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 46 జాతీయ పంచాయతీ అవార్డులలో 13 అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి రావడం గర్వకారణమన్నారు. జీపీ కార్మికులకు వేతనం ప్రకటించడం హర్షణీయమని అన్నారు. జీపీలలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఘన్‌పూర్ లోని సేగ్రిగేషన్ షెడ్ లో తయారుచేసిన సేంద్రియ ఎరువులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కష్ణవేణి, ఏసీపి రఘుచందర్, సీఐ రాఘవేందర్, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, ఎంపీటీసీలు దయాకర్, ఎం.రాజు, గుర్రం రాజు, ఏపీఎం కవిత, ఏపీఓ ప్రేమయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం మరొకరికి ప్రాణదానం

ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నవతెలంగాణ-తొర్రూరు

మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. స్థానిక డిఎస్పి ఎ.రఘు ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి పిల్లల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని గురువారం ఎస్పీ ప్రారంభించారు. 150 మంది దాతల నుండి రక్తం సేకరించడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయాలంటే మంచి మనసు ఉండాలన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని తొర్రూర్ లో ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ ఎ.రఘు తెలిపారు.ఈ రక్త దాన శిబిరం లో సీఐ సత్యనారాయణ, ఎస్సై లు గండ్రాతి సతీష్, పిల్లల రాజు, జగదీష్, క్రాంతి, లింగా రెడ్డి లతో సహా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ రక్తదానం చేశారు.

పల్లె ప్రగతి తో గ్రామాలు అభివృద్ధి

ఎంఎల్ఏ బానోతు శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామీణ సమస్యల పరిష్కారమై గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని నడివాడ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం కెసిఆర్ పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి తో గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని. నూతన గ్రామ పంచాయతీలు, సీసీ రోడ్లు, హరితహారం వైకుంఠదామాలు, పల్లె ప్రకతి వనాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, ఇంటింటికి మిషన్ భగీరథ నల్లాల్లో శుభ్రమైన నీరు, మిషన్ కాకతీయ ఇలా అద్భుతమైన పథకాలను ప్రవేశ పెట్టి అతి తక్కువ వ్యవధిలోనే పల్లె ప్రగతి అద్భుత ఫలితాలను సాధిస్తున్న తెలంగాణ రాష్ట్రమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మౌనిక సురేందర్, జడ్పీటీసీ లునవత్ ప్రియాంక, స్థానిక సర్పంచ్ నర్మద గుట్టయ్య ఎంపీటీసీ శ్రీపాల్, గుండా రాజశేఖర్, తేళ్ల శ్రీనివాస్, లునావత్ అశోక్, నర్సింగ్ వెంకన్న, రఘు, మైదం శ్రీనివాస్, కష్ణ, షరీఫ్‌లు ఉన్నారు.





అసమానతల్లేని సమాజం కోసం శ్రీశ్రీ సాహిత్యం

నవతెలంగాణ-పాలకుర్తి

మానవ సమాజంలో దోపిడీ అసమానతలు లేని సమాజం కోసం శ్రీ శ్రీ అహర్నిశలు కషి చేశారని, ఆ దిశగా సాహిత్యాన్ని సష్టించారని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శ్రీశ్రీ 40 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. జన సాంస్కృతిక మండలి జిల్లా కన్వీనర్ మాన్యపు బుజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కవి రచయిత మామిండ్ల రమేష్ రాజా, సామాజిక కార్యకర్త గుమ్మడిరాజు సాంబయ్య మాట్లాడుతూ శ్రీశ్రీ మార్క్సిస్టు సిద్ధాంతానికి కట్టుబడి శాస్త్రీయమైన సాహిత్యాన్ని సష్టించారని అన్నారు, మరో ప్రపంచం సాహిత్యంతో మానవ సమాజాన్ని ప్రభావితం చేశారని కొనియాడారు. అరుణ తార శ్రీశ్రీ భౌతికంగా దూరమై 40 ఏళ్లు గడిచినప్పటికీ ఆయన సష్టించిన సాహిత్యం విశ్వవ్యాప్తం పరివ్యాప్తం చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐప్సా కార్యదర్శి రజిత, పోతన సాహిత్య కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, ప్రజా సంఘాల నాయకుడు సోమ అశోక్, మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, ఆర్ వై ఏ నాయకుడు దుస్సా శివ ప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమాజ సేవలో టీచర్స్ క్లబ్

- టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య

నవతెలంగాణ-తొర్రూరు

సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య అన్నారు. గురువారం రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న జన్మదినాన్ని పురస్కరించుకొని వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నారం క్రాస్ రోడ్ లో ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్ లో గల విద్యార్థులకు 5000 రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ రేగురి వెంకన్న, జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు విద్యానేర్పడమే కాకుండా సమాజ సేవ చేయడం చాలా అభినందనీయమన్నారు. వారికి వీలైన సమయంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, టీచర్స్ క్లబ్ సభ్యులు వెలదే సురేష్, కొలుపుల శ్రీనివాస్, తోట రమేష్, ఎద్దు వెంకన్న, బాతుక బుచ్చి రామయ్య, గొడిశాల రఘు తదితరులు పాల్గొన్నారు.

ఏ మొఖం పెట్టుకుని వేడుకలు చేస్తున్నారు

ప్రజల బ్రతుకులకు భద్రత కరువైంది

స్థానిక ఆసుపత్రిలో వైద్యుల కొరత

ఎమ్మెల్యే రాజయ్య,

ఎమ్మెల్సీ కడియం కళ్లు తెరవాలి

ఏఐసిసి నాయకులు

డాక్టర్ బొల్లపల్లి కృష్ణ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బంగారు తెలంగాణ అంటూ దశాబ్ది ఉత్సవాలు పేరిట పబ్బం గడుపుతూ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారే తప్ప, ప్రజల బ్రతుకులకు భద్రత కరువైందని, ఏ మొఖం పెట్టుకుని వేడుకలు చేస్తున్నారని ఏఐసిసి నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ ధ్వజమెత్తారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజయ్య, కడియం ఇద్దరూ ఉపముఖ్యమంత్రిగా ఎదిగినా, నియోజక వర్గం మాత్రం అభివద్ధికి ఆమడ దూరంలో ఉందని, ప్రధానమైన విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులో లేదని, స్థానికంగా అనేక సమస్యలు తాండవిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. స్థానిక ఉన్నత శ్రేణి ఆసుపత్రి గతంలో అప్ గ్రేడ్ అయిందని, ఇంతటి జనాభా ఉన్న డివిజన్ కేంద్రంలోని ఆసుపత్రిలో ఒక ఎండి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్ కూడా లేరని, ఇవేమీ పట్టని పాలకులు దశాబ్ది వేడుకల వేళ వైద్యఉత్సవాలు జరపడం సిగ్గుచేటన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రథమ చికిత్సకు సరైన వసతులు సిబ్బంది లేరని, పదేండ్ల పాలన ఇదేనా అని, ప్రజల ప్రాణాలను కాపాడే స్థితిలో ఇక్కడి పాలకులు లేరని అన్నారు. విద్యా సంవత్సరం మొదలై నాలుగు రోజులైనా నేటికీ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయలేదని ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో అనేక ఇబ్బందులకు ఓర్చుకుని ధాన్యం అమ్ముకుంటే, అమ్ముకున్న ధాన్యం డబ్బులు నెల రోజుల కావస్తున్నా అందలేదని, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించడంలో లేని శ్రద్ధ, రెండు, మూడు రోజులు కాకుండా 21రోజులంటూ వేడుకలు చేయదమేంటని ఏద్దేవా చేశారు. తద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చిల్పూర్ మండలంలో కస్తూర్బా బాలికల పాఠశాల ఆవరణకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు విష పురుగులతో ఇబ్బంది పడే ప్రమాదముందని, తక్షణమే అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు, విద్య వైద్యం అందక నిరాశతో ఉన్నారని, రాబోయేది కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో గెలుపు ఖాయమని, ప్రజా సంక్షేమంలో ముందజంలో ఉండే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి, ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, నీల లింగం, ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, కుమ్మం ఉపేందర్, నీల రాములు, మేడబోయిన సమ్మయ్య, చింత దేవదాసు, రాజయ్య, పొదల రవి, తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవాలి : తహశీల్దార్

నవతెలంగాణ-ఐచ్చన్నపేట

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే సరి చేసుకోగలరని తహసీల్దార్ గంగాభవాని తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 21 వరకు హౌజ్ టు హౌజ్ సర్వే జరుగుతుందని, బీఎల్‌వోల దగ్గర మీ పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ లిస్ట్ లు కలవని, కావున మీ వివరాలు ఒక్కసారి సరిచూసుకోవాలన్నారు. చేర్పులు వుంటే ఫార్మ్ -6 ను, మార్పులు వుంటే 8-బి అప్లై చేసుకోవలసి ఉంటుందని తెలిపారు.



174 సర్వే నెంబర్ భూముల వివాదాలకు చెక్ పెట్టేందుకు విచారణ

నవతెలంగాణ-ఐచ్చన్నపేట

మండలంలోని చిన్న రాంచర్ల గ్రామ పరిధిలోగల 174 సర్వే నెబర్లో చోటుచేసుకుంటున్న వివాదాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా క్రైమ్ డిసిపి మురళీధర్, శిక్షణ అంకిత్, శ్రద్ధ శుక్ల ఎస్సై ఇన్స్పెక్టర్ సజీబాబులు విచారణలు చేశారు.అలాగే మండల కేంద్రంలో ఎస్సార్ బంకు ముందు గల 580,582లో అందిన ఫిర్యాదుల మేరకు కూడా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ మాట్లాడుతూ కబ్జాలో ఉన్నటువంటి వాళ్లకు ఎటువంటి ఇబ్బందులు కలిగించద్దని తెలిపారు. పూర్తి నివేదికను కమిషనర్‌కు అందజేయడం జరుగుతుందన్నారు. వారి వెంట ఏసిపి దేవేందర్ రెడ్డి, సిఐ నాగబాబు, ఎస్సై నవీన్ కుమార్ తదితరులున్నారు.

ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలపాలి : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా ఓటర్ల జాబితా ముసాయిదాను ఆగస్టు 2వ తేదీన ముద్రించి అందించడం జరుగుతుందని అట్టి జాబితాపై అభ్యంతరాలను ఆగస్టు 31వ తేదీలోగా అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక అఖిలపక్ష పార్టీ ప్రతినిధులను కోరారు.గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా ముసాయిదా ముద్రణపై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ముసాయిదా పై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు అభ్యంతరాలను తెలపాలని కోరారు. ఆగస్టు 2వ తేదీన ఓటరు జాబితాను ముద్రించి పార్టీ ప్రతినిధులకు అందించడం జరుగుతుందని అట్టి జాబితా ముసాయిదా పై ఆగస్టు 31వ తేదీలోగా అభ్యంతరాలు అందించవచ్చునని తెలియజేశారు. సెప్టెంబర్ 22 వరకు క్లెయిమ్స్ ఆబ్జెక్షన్స్ స్వీకరించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 29న సప్లమెంటరీ ఓటర్ జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 4వ తేదీన ఓటర్ల తుది జాబితా ముద్రించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారిచే ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేయించాలన్నారు. అదేవిధంగా వారి పేరు సరిచూసుకోవాలని అలాగే చిరునామా ఇంటి నెంబరు వంటివి పొరపాట్లను దరఖాస్తు ద్వారా అందజేసి సరి చేయించుకోవచ్చునన్నారు. మతుల ఓట్లు తొలగించడం జరిగిందని, వలసలు మహిళలు వివాహాలు చేసుకుని వెళ్లిపోయిన వారు, బదిలీ అయిన వారు ఓటర్ల వివరాలు పరిశీలించాలన్నారు. జూన్ 26 నుండి ఆగస్టు 2వ తారీఖు వరకు ఈవీఎం మిషన్ల పరిశీలన కార్యక్రమం చేపడుతున్నందున అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని, ఏజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి మిషను వెయ్యి ఓట్లు ఖచ్చితంగా పడుతున్నాయా లేవా పరిశీలించుకోవాలన్నారు. జిల్లాలో 531 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్‌వోలు ఉన్నారని ప్రతి ఒక్కరికి ప్రతిరోజు 50 నుండి 60 డోర్ టు డోర్ సర్వే చేయాలని ఆదేశించామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో 1200 నుండి 1500 వరకు ఓటర్ల జాబితా ఉంటుందన్నారు. ఈ అఖిలపక్ష సమావేశంలో పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులపై జిల్లా కలెక్టర్ కె.శశాంక గురువారం సస్పెన్షన్ వేటు వేశారు. గత నెలలో గున్నపల్లి గ్రామంలో చనిపోయిన వ్యక్తుల పేర్లపై పెన్షన్లు డ్రా చేసి నిధుల దుర్వినియోగం చేసినందుకు మండలంలోని గున్నేపల్లి పంచాయతీ కార్యదర్శి, లక్ష్మి పురం పంచాయతీ కార్యదర్శి, వాల్య తండా గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ శశాంక గురువారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి పై కేసు నమోదు చేసిన ఘటన గురువారం మండలం లో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుద్దారం ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎర్రుపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ జీన అనే మహిళ అంజనాపురం గ్రామానికి చెందిన మూడ్ బిచ్చ కు చెందిన ఆటోలో సుమారు ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గార్లకు తీసుకొని వస్తుండగా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారుగా 7 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

శ్రీశ్రీ కవిత్వం అజరామం : తెలంగాణ సామాజిక రచయితల సంఘం

నవతెలంగాణ- శాయంపేట

ప్రముఖ రచయిత, కవి శ్రీ శ్రీ కవిత్వం ప్రతీ ఒక్కరినీ ఆలోచింప చేస్తుందనీ, తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధనకార్యదర్శి రావుల రాజేశం తెలిపారు. శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆయన పాటల్లో సగటు మనిషి ఆవేదన ఉంటుందని అన్నారు. ప్రజల బాధలను పోగోట్టే ఆనందం ఉంటుందనీ, విప్లవగీతాలైనా,భావాత్మక గీతాలైనా,దేశభక్తి గీతాలైనా,ప్రణయ గీతాలైనా,విరహగీతాలైనా విషాద గీ తాలైనా,భక్తి గీతాలైనా ఆయన కలం నుంచి అలవోకగా జాలువారుతాయనీ అన్నారు. విప్లవకవిగా తన రచనలతో ప్రజలను చైత న్య పరుస్తునే, సినీ కవిగా తన రచనలతో ప్రేక్షకలపై పాటల జల్లులు కురిపించాడన్నారు. తన కలంతో సామాన్య మానవుడి బాధల్ని పాటల్లో వినిపించిన యుగకర్త శ్రీశ్రీ అని "నేను సైతం ప్రపంచాగ్నికి కవితనొక్కటి ఆహుతిచ్చాను" అంటూ సినీకవిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించాడనీ తెలిపారు. విప్లవ గీతాలను తెలుగు ప్రపంచానికి రుచి చూపించిన మహా ప్రస్థాన కవి అన్నారు.

ఎన్నికల జాబితా సవరణకు ఇంటింటి సర్వే



నవతెలంగాణ-శాయంపేట

రాబోయే ఎన్నికలను పురస్కరించుకొని కొత్తఓటర్ల జాబితా కోసం, ఎన్నికల జాబితా సవరణకు బీఎల్‌వోలు గురువారం ఇంటింటి సర్వే చేపట్టారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో రివ్యూ సమావేశాన్ని ఇటీవల డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ త్వరితగతిన చేపట్టాలని చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. డి టి ఆదేశాల మేరకు బి ఎల్ వో లు పోలింగ్ స్టేషన్ల పరిధిలోని జాబితా ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించారు. 18 ఏళ్ల పైబడిన యువతి, యువకులకు ఓటర్ నమోదు కోసం ఫారం 6, పేరులో తప్పుల సవరణకు, ఇంటి నెంబర్ సవరణకు ఫారం 8, చనిపోయిన వారి పేరు తొలగింపునకు ఫారం-7 వివరాల నమోదు చేస్తున్నారు.

పల్లె ప్రగతితో మారిన గ్రామాల రూపు రేఖలు









నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో గ్రామాల అభివద్దే దేశ ప్రగతికి నిదర్శనమని భావించి గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతిగ్రామంలో డంపింగ్ యార్డుతో పాటు అందులో సెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణం చేసినట్లు, వీటి నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి రూ.2.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ప్రతీగ్రామంలో వైకుంఠధామల నిర్మాణానికి రూ.12.60లక్షలు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అటవీశాతం పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రతీ గ్రామంలో అర ఎకరం నుండి ఎకరం వరకు స్థలాన్ని సేకరించి పల్లెప్రకృతి వానలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామాలను పచ్చగా ఉంచేందుకు ప్రతీ గ్రామంలో నర్సరీ లను ఏర్పాటు చేసి హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటే విధంగా మొక్కల పెంపకాన్ని చేపట్టినట్లు తెలిపారు. దీని ద్వారా గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడిందని వివరించారు.

ఒక్క పర్వతగిరి గ్రామ పంచాయతీ పరిధిలో ఇప్పటి వరకు పలు అభివద్ధి, సంక్షేమ పథకాలకు 116కోట్ల 52లక్షలు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల,మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు,ఏఎంసి డైరెక్టర్ లు ఏకాంతం, రతన్ రావు,జిల్లా పంచాయతీ అధికారి కల్పన, డిఆర్ డిఒ సంపత్ రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు రజిత,బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్,ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,ఎంపిటిసి మహేంద్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రావూరు గ్రామపంచాయతీలో గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లెప్రగతి కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండి సంతోష్ కుమార్,వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

బూరుగుమల్ల లో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రామపంచాయతీ సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడుదొడ్ల ఇందిర, పంచాయితీ కార్యదర్శి జూకంటి సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాల అభివద్ధి : గండ్ర జ్యోతి

శాయంపేట : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, సీఎం కేసీఆర్ హయాం లోనే గ్రామాలు అభివద్ధి చెందాయని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని సాధోనిపల్లి, గంగిరేణిగూడెం, పత్తిపాక గ్రామాలలో గురువారం నిర్వహించిన పల్లెప్రగతి దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేసి మాట్లాడారు. పల్లెలు సాధికారత సాధించినప్పుడే దేశాలు బాగుపడతాయని గుర్తించిన సీఎంకెసిఆర్ పల్లెలకు అన్ని సౌకర్యాలు అన్ని కల్పిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ పల్లెల అభివద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్ర తి గ్రామంలో డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటిక, గ్రామ నర్సరీలు, ట్రాక్టర్ల ద్వారా చెత్తసేకరణ అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పా టు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణఅని కొనియాడారు.

మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలను పెంచి, ట్రాక్టర్ల ద్వారా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త సేకరించి డంపింగ్‌యార్డ్ ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువులు తయారు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం మల్టీపర్పస్ సిబ్బందికి యూనిఫాంలు అందజేసి శాలువాతో సత్కరించారు. పల్లెప్రగతిపై గ్రామంలో ర్యాలీలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్‌లు పొడమేకల మమత సంపత్, శానం మంజుల పరమేష్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్ కుమార్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రగతి మార్గాన ప్రయాణిస్తున్న పల్లెలు : ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని పల్లె పల్లెలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీలలో జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం గ్రామాలలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. గ్రామ సభలు నిర్వహించి పల్లెలలో జరిగిన అభివద్ధిని గురించి మాట్లాడారు. మండలంలోని రుద్రగూడెంలో సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్ రెడ్డి నిర్వహిస్తున్న పల్లె ప్రగతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని పల్లెలన్నీ ప్రగతి మార్గాన ప్రయనిస్తున్నాయని ప్రతి పల్లె అభివద్ధి చెందిందని నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకతి వనాలు, నర్సరీల నిర్మాణ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వెలుగులు నింపే విధంగా విద్యుత్ పనులు పూర్తి చేశామని, 69 నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల కోసం 13.80 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నానబోయిన రాజారం ఆధ్వర్యంలో పల్లెప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణంలో జాతీయ జెండాను ఎగురవేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆట పాటలతో ఎంతో వైభవంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాలలోని పారిశుధ్య కార్మికులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్, వైస్ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎమ్మార్వో దూలం మంజుల, ఎంపీఓ కూచన ప్రకాష్, ఎంపీటీసీ జన్ను జయరావు, మండల రైతు సమన్వయ సమితి బాధ్యతలు గోనెల పద్మ నరహరి, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల అధికారులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధి

దామెర : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దామర మండలంలోని తక్కలపాడు,ఊరుగొండ, వెంకటాపూర్ ,సింగరాజుపల్లి ,ఒగ్లాపూర్, దుర్గంపేట తదితర గ్రామాల్లో పల్లె ప్రగతి దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేసి గ్రామ ప్రగతి నివేదికలను గ్రామ సభకు వివరించారు. దామెర గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్‌పై ర్యాలీగా వెళ్లి గ్రామంలో చేపట్టిన అభివద్ధి పనులను పల్లె ప్రకతి వనం, సీసీరోడ్లు ,నర్సరీ ,డంపింగ్ యార్డ్ ,స్మశాన వాటిక, క్రీడా మైదానం మొదలైన వాటిని సందర్శించి గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండాను ఎగురవేసి గ్రామఅభివృద్ధి ప్రగతిపై నాడు నేడు గ్రామసభకు కార్యదర్శి చదివి వినిపించారు.

అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ లు బ్లౌజులు పంపిణీ చేసి వారిని సన్మానించారు .తదుపరి డంపింగ్ యార్డులో తయారుచేసిన వర్మి కంపోస్టును రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి నరేష్, వేల్పుల రాజకుమార్ పెంటా రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ రతన్, బాబురావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని 20 గ్రామపంచాయతీ పరిధిలో ఘనంగా పల్లెప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. పల్లె ప్రగతిలో చేపట్టిన పూర్తి చేసుకున్న పనులను పూలతోరణాలతో అలంకరించారు. డప్పు వాయిద్యాల మధ్య డీజే శబ్దాలతోని ఉదయం ర్యాలీ నిర్వహించి గ్రామ పంచాయతీకి తరలివచ్చారు. అనంతరం జండా ఎగరవేసి ప్రజలకు మిఠాయిలు పంచారు. అనంతరం పంచాయతీ సిబ్బంది చేసే కష్టాన్ని గుర్తించి సఫా అన్నకు సలాం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాకప్పి, దుస్తులు, గ్లౌజులు, బూట్లు బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య ఎంపీడీవో సుమన వాణి, ఎంపీఓ పసరగొండ రవి, ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన పల్లెప్రగతి సంబరాలు

వేలేరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేలేరు మండలంలోని గ్రామాల్లో పల్లెప్రగతి దినోత్సవం సర్పంచుల అధ్యక్షతన ర్యాలీలు నిర్వహించి, జాతీయ జెండా ఎగురవేసి ఘణంగా నిర్వహించారు. పల్లెప్రగతి దినోత్సవం సందర్భంగా మండలంలోని బండతండా, చింతలతండా, కమ్మరిపేట, షోడశపల్లి, గుండ్లసాగర్, మల్లికుదుర్ల గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న ఆ సరా పింఛన్లు , కళ్యాణలక్ష్మి షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మి , కెసిఆర్ కిట్టు , రైతు బంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, కాళేశ్వరం ప్రాజెక్టు, ఇతర సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్య మహిళ, కెసిఆర్ కంటి వెలుగు, పల్లెప్రగతి లాంటి వినూత్నమైనటువంటి కార్యక్రమాలు రాష్ట్ర అమలు చేస్తున్న తీరును,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అ నంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చాడ సరితరెడ్డి, వైస్ ఎంపీపీ అంగోతు సంపత్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జానీ, ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మరిజె నరసింహారావు, మండల, ప్రభుత్వాధికారులు, పల్లెప్రగతి ప్రత్యేక అధికా రులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

నెక్కొండ రూరల్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ సందర్భంగా గ్రామ పంచయతీలో సర్పంచులు పతాకావిష్కరణ చేశారు. అనంతరం సందర్భాల్లో పల్లె ప్రగతిలో ఆ గ్రామం సాధించిన ప్రగతి నివేదికను కార్యదర్శులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను శాలువాలు, సర్టిఫికెట్, యూనిఫాం అందించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా పల్లె ప్రగతిలో కార్యక్రమాలలో వారి సేవలను కొనియాడారు. మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో వర్కర్లకు భూక్యా నరేష్, బాబులకు సన్మానంతోపాటు ఉత్తమ సేవా ప్రశంస పత్రలను ఉపసర్పంచ్ మలోతు హరిలాల్ నాయక్, కార్యదర్శి రవి అందజేశారు.

అలాగే రెడ్లవాడ, అలంకానిపెట, సాయిరెడ్డి పల్లె ,పత్తిపాక, తోపనపల్లి, వెంకటాపురం, అప్పారావుపేట, బొల్లికొండ ,కస్నాతండా, మడిపల్లి, పెద్దకోర్పోల్, వెంకట తండా, పిట్టకా యల బోడు తండా,గోట్లకొండ, అజ్మీర మంగా తండా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీను, కిషన్, మంజుల, ఉమా, అంగన్వాడి టీచర్ సైదమ్మ, ఏఎన్ఎం సప్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన సఫాయి కార్మికులకు సన్మానం

ఆత్మకూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని 14వ రోజు మండలం లోని అన్ని గ్రామాల్లో పల్లె ప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తొమ్మిది సంవత్సరాల్లో జరిగిన అభివద్ధిని, పచ్చదనం,పరిశుభ్రత తో ఉన్న గ్రామాల తీరును ప్రజలకు వివరించారు.మండలములోని ఉన్న గ్రామ పంచాయతిలలో ఉన్న సిబ్బందికి బట్టలు,గ్లౌజులు అందించి శాలువాలతో సన్మానించారు. గ్రామాల్లో ఉత్తమ సేవలందిస్తున్న సఫాయి కార్మికులకు గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రశంస పత్రాలను అందించారు.ఉత్తమ గ్రామాలుగా పలు అవార్డులు పొందిన గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు,మహిళా పొదుపు సంఘాల సభ్యులు డీజే పాటలు,కోలాట నత్యాలతో గ్రామ వీధుల్లో ర్యాలీలు తీశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ, జడ్పిటిసి,గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు, మహిళ పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.











కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలకాలి

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ.420 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఈనెల 17వ తేదీన విచ్చేయనున్న మంత్రి కేటీఆర్ ఘనంగా స్వాగతం పలికి,గొప్పగా అభివృద్ధి పనులను ప్రారంభించుకుందామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. 33వ డివిజన్ రాజశ్రీ గార్డెన్స్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కార్పొరేటర్లకు,ఇంచార్జి బాధ్యులు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి గురువారం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పలు అభివద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలకాలని, భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున కార్యకర్తలను,ప్రజలను తరలించాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. గతపాలకులు ఈ నియోజకవర్గాన్ని అధోగతి పాలు చేసి ఆగం చేశారని మనం ఒక్కోఅడుగు ముందుకు వేస్తూ కేసీఆర్,కేటీఆర్ నాయకత్వనా రూ.3800 కోట్లతో గొప్పగా అభివద్ధి చేసుకుంటున్నామని 420కోట్ల అభివద్ధి పనులను కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసుకుంటామన్నారు.

తదనంతరం నిర్వహించే సభ విజయవంతానికి అందరు సంసిద్ధులుగా ఉండి విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్,నియోజకవర్గ అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇంచార్జ్ బాధ్యులు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, మహిళా నాయకులు హాజరయ్యారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సామల జయప్రకాష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎల్బీనగర్ లోని క్రిస్టియన్ గార్డెన్‌లో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీసీసీ కార్యదర్శి మహ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ జయప్రకాష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, నేహాల్, గొల్లన రవి, జన్ను వేణు, తజమ్ముల్, హుస్సేన్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల జోలికొస్తే ఊరుకోం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమాన్ ఆలయ భూముల జోలికి వస్తే సహించేది లేదని కార్పొరేటర్లు సోదకిరణ్, చెన్నం మధు, గుంటి రజితశ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరబోయిన కరుణాకర్‌లు అన్నారు. గురువారం హనుమాన్ పరిరక్షణ సమితి నేతలతో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయం పేరుతోరాజకీయాలు చేయవద్దన్నారు. బిజెపినాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి, రావు పద్మ బుధవారం మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు.

ప్రజాసేవే అంతిమ లక్ష్యం : ఎన్ఆర్ఐ ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

పాలకుర్తి నియోజకవర్గం ప్రజానీకానికి సేవ చేయడమే అంతిమ లక్ష్యంగా విదేశాల నుంచి విచేసినట్లు ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలో పర్యటించిన ఆమె వెంకటేశ్వర పల్లి స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేయగా అర్చకులు, కార్యకర్తలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సొంత గడ్డ రుణం తీర్చుకోవడానికి ఇది ఒక సువర్ణ అవకాశం అని తెలిపారు. తొర్రూరు మండలంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు పేర్కొన్నారు. 100 ఎకరాల విస్తీర్ణంలో వద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ప్రజలే తమకు అందించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలి రావాలి

నవతెలంగాణ-వరంగల్

ఈనెల 17న మంత్రి కేటీఆర్ వరంగల్ తూర్పు పర్యటనలో ఆజాంజాహి మిల్స్ గ్రౌండ్స్‌లో హాజరుకానున్న భారీ బహిరంగసభకు ప్రజలందరు తరలి రావాలని 23 డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ అన్నారు. యెలుగం లీలావతి సత్యనారాయణ ఆధ్వర్యంలో 26 బ్లాక్‌లో పార్టీ నాయకులు,అభిమానులు ప్రజలను కలుస్తు పెద్ద ఎత్తున మీరందరు కదిలి బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ బేతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-సుబేదారి

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ వినతి పత్రంలో కోరారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో నగరంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.

ఎస్ఐ చొరవ పట్ల రైతుల హర్షం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని మగ్దుంపురం గ్రామంలో చిన్న సన్న కారు రైతులు ఎస్సై కోట మహేందర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ గౌడ్ మాట్లాడుతూ ఐకెపి సెంటర్ వారితో రైస్‌మిల్లు యజమాన్యం కుమ్మక్కై తరుగు పేరుతో బస్తాకు మూడు కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా అన్ని సెంటర్లలో మూడు కేజీలు కట్ చేస్తున్నారు మీరు సైలెంట్‌గా ఉండండి అని తెలిపారని అన్నారు. దీంతో అధికారులు భయపడి స్పందించకపోవడంతో ఆగ్రహించిన రైతులు కొద్ది రోజుల క్రితం ప్రధాన రహదారిపై ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్య ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా భారీ ధర్నా నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తోట మహేందర్ తక్షణమే స్పందించి మా రైతులను అందరిని ఐకేపీ సెంటర్ వారి దగ్గరికి తీసుకొనిపోయి,రైసుమిల్లు యజమానులను పిలిపించి మాకు న్యాయము చేసి, మా రైతు సమస్యలపై నిస్పాక్షపాతము ఎవరికి భయపడకుండా నీతి-నిజాయితీగా న్యాయం చేసిన ఎస్ఐ మహేందర్‌కు నాలుగు గ్రామాల రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేస్తు న్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైతులు ఆల్లి అశోక్,నాంపల్లి వెంకన్న, బండారి సతీష్, కోన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పైడిపల్లి కుమార్ స్వామి, మేడి కుమార్ స్వామి, కున్సోత్ సూర్య, ఇస్లావత్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను మెరుగుపర్చుకొని రాణించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ ఇండియా ద్వారా మహిళలు నైపుణ్యాలను మెరుగుపర్చుకొని సమాజంలో ఉన్నతంగా రాణించాలని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో కుట్టు మిషన్‌లో శిక్షణ పొంది నిపుణులైన 20 మంది మహిళలకు కార్పొరేటర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని మహిళలకి కుట్టు మిషన్ రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ మహిళల అభివద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చే స్తున్నారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిద్వారా ఉన్న తంగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్ ఆడెపు శ్రీలత, శిక్షణ అభ్య ర్థులు బొల్లె శ్రీలక్ష్మి, బిగుల్లా పూజిత, మట్టెడ రమ్య, బొల్లె రమ్య, రుద్రారపు ఉమా, బిగుల్లా కరుణ, సందెల కవిత, మట్టెడ మాధవి, ఎర్ర అరుణ, మట్టడె మమత, పప్పుల సమత, బొల్లె స్వప్న, మహిళలు పాల్గొన్నారు.

ప్రతి క్రీడాకారుడు రాణించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి క్రీడాకారుడు తాను ఎంచుకున్న క్రీడల్లో గొప్ప క్రీడాకారుడిగా రాణించాలని సర్పంచ్ తగరం జెన్నయ్య అన్నారు. మండలంలోని అర్వపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచాయతీ సిబ్బందికి, సీఎంకప్ మండల కబడ్డీపోటీలో రన్నర్‌గా నిలిచిన కబడ్డీ క్రీడాకారుడు గణేష్ టీంకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తగరం జెన్నయ్య, మాజీ ఉపసర్పంచ్ తగరం చిరంజీవి, ఉపసర్పంచ్ గట్టు శివకుమార్, వార్డుసభ్యులు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఈసీ రామచంద్ర, పంచాయతీ సెక్రెటరీ రాజకుమార్, మహిళలు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళతో ఇబ్బందులు

రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించిన తల్లి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మతిస్థిమితం లేని మహిళతో ఇబ్బందులు పడుతున్న తల్లి రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వైద్య పరీక్షల కోసం ఎంజీఎంకు తరలించగా ఎర్రగడ్డకు రెఫర్ చేయాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. బాదితురాలు కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే మండలంలోని సీతంపేటకు చెందిన క్రిష్టాది లక్ష్మీకి ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు క్రిష్టాది రాజేశ్వరి (42) గత 22 సంవత్సరాలుగా మానసికస్థితి సరిగా లేక ఇబ్బంది పడుతోంది. అంతేకాకుండా రాత్రి వేళలో శబ్దాలు చేస్తూ ఇంటి నుంచి పారిపోతూ చుట్టు పక్కల వారికి నిద్రలేకుండా చేస్తోంది. దీంతో రాజేశ్వరి వల్ల అనేక సమస్యలతో సతమతమవుతున్న వృద్ధురాలైన లక్ష్మీ పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని వేడుకంది. దీంతో అడ్మిన్ ఎస్సై విజయ్‌కుమార్ రాజేశ్వరి పరిస్థితిచూసి విచారణ చేసి ఎంజీఎం వైద్యులకు రెఫర్ చేసినట్లు తెలిసింది. ఎంజీఎం వైద్యులు ఆమెను పరీక్ష చేసి ఎర్రగడ్డకు తరలించాలని ఆదేశించడంతో రాజేశ్వరిని హైదరాబాద్‌లోని ఎర్రగడ్డకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయడం పట్ల లక్ష్మీ పోలీసులకు, వైద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చింతకాయలరాజు ఇటీవల బైక్‌ప్రమాదంలో మృతి చెందగా గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కుటుంబ సభ్యులను పరామ ర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాద వ్, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మండల నాయకులు, గ్రామస్తులుపాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పిల్లలను రక్షించిన రైల్వే పోలీసులు

నవతెలంగాణ-కాజీపేట

మైనర్ బాల బాలికలను వివిధ పరిశ్రమలలో పని చేయించడానికి అక్రమంగా రైలులో తరలిస్తుండగా 18 మంది బాలలను గుర్తించి పిల్లలను రక్షణ కేంద్రానికి తరలించడం జరిగిందని కాజీపేట ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సంజీవరావు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. బుధవారం బీహార్ జార?ండ్ యూపీ రాష్ట్రలకు చెందిన 12 మంది ట్రాఫికర్లను, 18 మంది బాలలను, మధ్యవర్తుల సహకారంతో సిర్పూర్ కాగజ్ నగర్ నుండి కాజీపేట వరకు 17008 దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలులో తరలిస్తుండగా సమాచారం మేరకు చైల్డ్ లైన్, ఆర్పీఎఫ్, జీఆర్పీ బందాలతో కలిసి వారిని గుర్తించినట్లు తెలిపారు. 10 మంది పిల్లలు 14 నుండి 17 ఏళ్లలోపు బాలలు ఉన్నట్లు తెలిపారు.

వీరంతా బీహార్ జార్ఖండ్, యూపీ రాష్ట్రలకు చెందిన వారిగా దళారీ ఆధ్వర్యంలో తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారిని రక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. తనిఖీలలో కాజీపేట జీఆర్పి ఎస్ఐ చింత పరశురాములు, బీబీఏ కోఆర్డినేటర్ అనిల్ చందర్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ సుధాకర్, సభ్యులు ప్రవీణ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ నరేష్, వసుంధర, శతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి : మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-కొత్తగూడ

గుంజేడు ముసలమ్మ దేవాలయ అభివద్ధికి ఎప్పటికీ తన వంతు కషి చేస్తూనే ఉంటానని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని పలు అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రిముందుగా గుంజేడు ముసలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో గుంజేడు ముసలమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుంజేడు ముసలమ్మ ఆశీస్సులతో పాడిపంటల అభివద్ధితో సుఖ సంతోషాలతో వర్థిల్లాలని ముసలమ్మను వేడుకున్నారు. మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, ఓ డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ దేవిశ్రీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రూ, బీఆర్ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, గుంజేడు సర్పంచ్ అజ్మీరా రజిత రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి వేడుకలను జయప్రదం చేయండి

చైర్మన్ డాక్టర్ పాల్వాయ్ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం నిర్వహించే కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ లక్ష్మీప్రసన్నలు పరిశీలించారు. ఎమ్మార్వో కార్యాలయం, మథర్ థెరిస్సా సెంటర్, నందన గార్డెన్స్ వద్ద చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించితనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫరీద్ కౌన్సిలర్లు చిట్యాల జనార్ధన్, బాలు నాయక్ డీఈ, ఉపేందర్ , టీపీఓ నవీన్ ఏఈ సురేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరిలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి







నవతెలంగాణ-బయ్యారం

ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని గురిమెళ్ళ గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమం, గ్రామ సభలో బిందు పాల్గొని ప్రసంగించారు. అందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలని కొత్త జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకొని ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించుకుని ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దానికి గురిమెళ్ళ గ్రామం ఒక ఉదాహరణగా తీసుకుంటే గురిమెళ్ళ మారుమూల వెనుకబడిన ప్రాంతంగా ఉండి కనీస రోడ్లు, మంచినీరు, కరెంటు సౌకర్యాలు లేని గ్రామంగా ఉండేదని, కనీసం పారిశుద్యం కూడా ఉండేది కాదని అలాంటి గ్రామానికి ఈ పది సంవత్సరాల కాలంలో రోడ్లు, 24 గంటల పాటు విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా ఏర్పాటు, గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ఇంకా నర్సరీ, పల్లె ప్రకతి వనం, వైకుంఠ ధామం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే సాగ్రిగేషన్ షెడ్, ఎరువుల తయారీ, గ్రామీణ క్రీడా ప్రాంగణం , ట్రాక్టర్, వాటర్ ట్యాంక్, సుమారు కోటి రూపాయలతో అభివద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టినామని ఇలా ఎన్నో రకాల పనులను కొత్త గ్రామ పంచాయతీలో చేసుకోగలిగామని పేర్కొన్నారు.

ఇంకా కొన్ని స్థానిక సమస్యలు ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరించుకుందామని, అలాగే ఈ గ్రామానికి రెండు రోడ్లు మంజూరీ చేస్తున్నామని వాటిని త్వరలోనే ప్రారంభించు కుందామని తెలిపారు. అలాగే ఈ గ్రామానికి ఒక ఓ హెచ్ఎస్ఆర్ టాంక్ మంజూరుకు అధికారులతో సమీక్ష చేస్తాననీ తెలిపారు. అధికారులు కూడా వారి బాధ్యతలు పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని 24 వ తేదీ నుండి పోడు పట్టాలు పంపిణీ చేసుకుంటున్నామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించ వచ్చని 24 గంటలు అందరి కి అందుబాటులో ఉంటానని, మీ సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని, గతంలో కంటే ఇప్పుడు బాగుందని, ఇప్పటి కంటే భవిష్యత్తు బాగుండాలంటే మనం అందరం గౌరవ కేసిఆర్‌కు మనసంపూర్ణమద్దతు, సహకారం అందించి రాబోయే ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితిని గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వజ్జ అనసూయ, ఎంపీటీసీ వజ్జ భద్రయ్య, ఎంపీడీవో బీవీ చలపతి రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీజ, ఎంపీఓ వెంకట రమణ, గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఇతర అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

కేసముద్రం : ఉప్పరపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లెప్రగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఉదయం ఉప్పరపల్లి ఇంచార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించిన గ్రామంలోనీ గ్రామపంచాయతీ సిబ్బంది తో పాటు వివోఏలను,అంగన్వాడీ టీచర్స్,ఆశావర్కర్లను శాలువతో ఘనంగా సన్మానించి, తెలంగాణ ఉత్తమ సేవా ప్రశంస పత్రం పల్లెప్రగతి తో సత్కరించి మిఠాయిలు పంచుకున్నారు. తరువాత గ్రామ ప్రజలు గ్రామస్థాయి సిబ్బందితో గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ అభివృద్ధి పనులు అయిన వైకుంఠ దామలు లాంటి పనులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ,పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్,వార్డు సభ్యులు బండారు వెంకన్న ,అరిగె విజెందర్,గుడాల మమత మంచాల శంకర్, కారోబార్ కంచ కట్టయ్య, విఓఎ శాగంటి శ్రీనివాస్, అంగన్ వాడి ఉపాధ్యాయినీలు సునిత ,యశోద, సరిత ,పద్మ, ఆశలు, జీపీ సిబ్బంది, మహిళ సంఘాల లీడర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ కు సన్మానం

గార్ల : గత ప్రభుత్వాల హయాంలో కంటే తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే పల్లెలు,పట్టణాలు ఎంతో అభివద్ధి చెందాయని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీలలో జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ సియం కేసీఆర్ సహకారంతో గార్ల పంచాయతీ ని అనేక రకాలుగా అభివద్ధి చేయడం జరిగిందని చెప్పారు. గత నాలుగేళ్ళ కాలంలో జరిగిన అభివద్ధి ని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచ్ అవార్డు పొందిన సర్పంచ్ అజ్మీరబన్సీలాల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ గ్రామ సభలో ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, ఉప సర్పంచ్ కందునూరి మహేశ్వరావు,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, సిపిఎం, బిఆర్ ఎస్ నాయకులు కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

నర్సింహులపేట : తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ వేముల రజితరామ్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో స్థానిక సర్పంచ్ రజిత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నాడు- నేడు అనే నినాదంతో పల్లెలుఎలా అభివద్ధి చెందిందో వివరించడం జరిగింది. తెలంగాణ సర్కార్ చేపట్టిన పల్లె ప్రగతి తో గ్రామాలలో అనేక సమ స్యలు పరిష్కారమయ్యాయి.ఈకార్యర్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఇంఛార్జి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, అశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు.

గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరు లు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి ఏకరూప దుస్తువులు పంపిణీ చేయడం జరిగింది . అనంతరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

పల్లెల ప్రగతి తోనే దేశం అభివృద్ధి

పెద్దవంగర : పల్లెల ప్రగతి తోనే దేశం అభివద్ధి చెందుతుందని, అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ 'పల్లె ప్రగతి' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాలను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నారని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం 'పల్లె ప్రగతి దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు మల్టీపర్పస్ వర్కర్లను ఏర్పాటుచేసి చెత్త సేకరణ చేస్తున్నారన్నారు. ఇంటింటికీ రెండు చెత్తబుట్టలు ఇచ్చి, తడిపొడి చెత్తను వేరుచేసి వాటిల్లో వేసి ఇంటి ముందుకు వచ్చే ట్రాక్టర్లలో వేసేలా ప్రజలను ప్రోత్సహిస్తోందన్నారు.

గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలను నాటి సంరక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పల్లె ప్రకతి వనాలతో గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినట్లు తెలిపారు. వైకుంఠదామం, డంపింగ్ యార్డ్, నర్సరీలు ఏర్పాటు చేసి, గ్రామాల అభివద్ధికి ప్రభుత్వం అభివద్ధికి కషి చేస్తుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ప్రత్యేక చొరవ చూపుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం జీపీ కార్మికులను శాలువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాంబాబు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ సంగ్యాతండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాంబాబు ఇటీవల మరణించడంతో గురువారం వారి కుటుంబ సభ్యులను ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ రామునాయక్, గార్ల మండల నాయకులు మాలోతు వెంకట్ లాల్, జెన్నా రెడ్డి, వెంకటేశ్వర్లు, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు సీతారాం రెడ్డి, హరినాయక్, వెంకట్ నాయక్, వీరభద్రం, కారంభాస్కర్‌లు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి : ఎస్సై



నవతెలంగాణ-పెద్దవంగర

రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని ఎస్సై రాజు అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరానికి మండలంనుండి యువతను తరలించి ప్రోత్సహించారు. ఆయన సైతం రక్తదానం చేసి, జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిరోజూ రక్తంఅవసరం ఉండి ఎంతో మంది ఇబ్బందులకు గురవుతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తంకోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు ఎంతో విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చుగాని రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే లభిస్తుందన్నారు. రక్త దానంపై అపోహలు వీడి, రక్తదాన శిబిరాల్లో యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మినీ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రం లో కేసముద్రం స్టేషన్ ముత్యాలమ్మ గుడిలో మినీ ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ బట్టు శ్రీనివాస్ హాజరుకాగా దాత కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుడు నర్సింగం వెంకటేశ్వర్లు చెల్లెలు క్రీ.శే కొండ రేవతి జ్ఞాపకార్థం భూమి పూజ చేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, వార్డుసభ్యులు, బానోత్ పద్మ బాలు నాయక్, తరాల వెంకన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రేణిగుంట్ల సుధాకర్, ముల్కా మురళి, పంచాయతీ కార్యదర్శి చుక్కలఅశోక్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

మహిళల రక్షణే పోలీసుల లక్ష్యం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మహిళా చట్టాల రక్షణ కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తుందని షీటీం సీఐ మోహన్ అన్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ విజయలలిత ఆధ్వర్యంలో మహిళల యొక్క సాధికారత, తెలంగాణ ఉద్యమ పోరాటంలో మహిళ పాత్ర, మహిళల భద్రత సంరక్షణ కొరకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, షీ టీం భరోసా కేంద్రాల ఏర్పాటు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఇంచార్జ్ అరుణ, భరోసా టీం సభ్యులు జ్యోత్స్న , కళాశాల వైస్ ప్రిన్సిపల్ ధనలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సింహులపేట

ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి బానోత్ ప్రభాస్‌నాయక్ అన్నారు. గురువారం గురువారం మండల కేంద్రంలోని స్వాతంత్ర్య సమరయోధుడు బొల్లం గౌరయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ లో 30 ఏళ్లుగా గెలిచిన నాయకులు అభివృద్ధిని మరిచారన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు భానుచందర్, బాలాజీ, రమేష్, వెంకన్న, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినాలు పెంచాలి : సీపీఎం

నవతెలంగాణ-నర్సింహులపేట

వేసవికాలం సెలవులను మరో 10రోజులు పొడించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గనుగంటి మోహన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 12 నుండి పాఠశాలలలు ప్రారంభం కావడంతో ఎండ తీవ్రత అధికంగా ఉండి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పిల్లలు అనారోగ్యానికిగురైతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌ను విజేతగా నిలపడమే లక్ష్యం

ఎన్ఆర్ఐ, కాంగ్రెస్ నేత హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

చివరి రక్తపు బొట్టు వరకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజల కోసం పనిచేస్తానని, శేష జీవితం నియోజకవర్గానికే అంకితమని ఎన్నారై, కాంగ్రెస్ నేత హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని వెలికట్ట శివారు రామ ఉపేందర్ గార్డెన్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డి పాల్గొని కీలకోపన్యాసం చేశారు. అంతకుముందు తొర్రూరు పట్టణ కేంద్రంలో వందలాది వాహనాలతో ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణం కాంగ్రెస్ మయమైంది. పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం వారిని ఉద్దేశించి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.....40 ఏళ్లుగా తాను, తన భర్త రాజేందర్ రెడ్డి అమెరికాలో ఉన్నప్పటికీ, తమ మనసంతా నియోజకవర్గ ప్రజలపైనే ఉండేదని తెలిపారు. పదవీలో లేకపోయినా ప్రజాసేవ చేసామని, సొంత ఖర్చుతో నియోజకవర్గంలో అనేక సౌకర్యాలు కల్పించామని గుర్తు చేశారు. అమెరికాలో సకల భోగభాగ్యాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ వదిలి పాలకుర్తి ప్రజల నడుమ సాధారణ జీవితం గడపాలని అనుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సేవలో తరిస్తానని పేర్కొన్నారు. 40 ఏళ్ల జీవితం అమెరికాలో గడిచిందని, శేష జీవితం పాలకుర్తి ప్రజలకే అంకితమని తెలిపారు. నియోజకవర్గంలో హస్తం గుర్తుకు, కాంగ్రెస్ పార్టీకి వేల సంఖ్యలో అభిమానులు ఉన్నారని, వారి గుండెల్లో పార్టీ గూడు కట్టుకుందని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఆ లోటును తీర్చేందుకు, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి పై అధిష్టానం నుంచి ప్రకటన వెలువడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటినుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని, ప్రతి తలుపు తడతానని, ప్రతి ఒక్కరి గుండె చప్పుడు వింటానని హామీనిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఐక్యంగా ఉండి పార్టీని పటిష్టపరుచుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబంలో విభేదాలు ఉండటం సహజమేనని వాటిని సరిదిద్దుకొని ముందుకు సాగాలని కోరారు. కాంగ్రెస్ గెలిచాక నియోజకవర్గ అభివద్ధికి 100 శాతం అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. సుదీర్ఘ విరామం అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ సభ నిర్వహించడంతో కార్యకర్తల్లో జోష్ నిండింది. సభా ప్రాంగణం జై కాంగ్రెస్ నినాదాల

కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలి

సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండల కేంద్రం లోని కేసముద్రం గ్రామం లో అంగన్‌వాడి సెంటర్లో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈనెల 16న ఆదిలాబాద్ లో రాష్ట్ర జీవుజాత ప్రారంభం సందర్భంగా సీఐటియూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, వాల్ పోస్టర్లు గురువారం ఆవిష్కరించడం అయినది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ గ్రామాలలో గర్భిణీ స్త్రీల కు, బాలింతల కు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ఆరోగ్య సూత్రాలు నేర్పిస్తూ గత కొన్ని సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో ఉద్యోగం చేస్తు జీవనాన్ని సాగిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రా ట్యూటీ అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్‌అండ్‌హెల్పర్స్, రాష్ట్రవ్యా ప్తంగా జీవుజాతను ప్రారంభించారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధ్యక్షురాలు మింగమ్మ, టీచర్స్‌అండ్ హెల్పర్స్, వెంకటరమణ, జె.లలిత, ఎల్ భారతి , బికవిత,వెంకటమ్మ, కె.వసంత, బి.నిర్మల, వి.నాగేంద్ర, జ్యోతి, అంగన్‌వాడీ ల కు సంఘీభావంగా ఆశా కార్యకర్త స్పందన పాల్గొన్నారు.

గుడిసె వాసులకు న్యాయం చేయాలి : సీపీఎం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు అయినా గుడిసెలు వేసుకున్న వారికి న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమళ్ళ తిలక్‌బాబు అన్నారు మండలంలోని బంజర గ్రామంలో మునిగల వీడు గ్రామ శివారు పంతులు తండాలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదల కడుపు కొట్టి భూకబ్జా దారులకు అండగా నిలుస్తున్నా ప్రభుత్వం పేదలకు ఎలా న్యాయం చేస్తారని వారు ప్రశ్నించారు ఒకపక్క పేదల అభివృద్ధి కోసమే పని చేస్తున్నామని చెప్పుకుంటూ పేదలు వేసుకున్న పొడిచినను కూల్చడం సరైన కాదన్నారు. భూ కబ్జాదారులు ఎకరాల కొద్ది ఆక్రమిస్తే వారిని ఏంచేసేది లేదు కానీ పేదలు నివాసం ఏర్పాటు చేసేందుకు ఒక గుంట జాగా లో గుడిస వేస్తే వారిపై ప్రభుత్వం అధికారులు కేసులు పెట్టి బనాయిస్తూ అనేక ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు ఈ ప్రభుత్వానికి న్యాయమామీ ప్రశ్నించారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఎం పార్టీ భారీ బహిరంగ సభను ఈనెల 18న నిర్వహిస్తున్నామని అట్టి బహిరంగ సభను జయప్రందం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు.

అదేవిధంగా నెల్లికుదురు మండల వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ అధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు మానుకోట పట్టణం లో ప్రారంభం కానున్నదని అన్నారు సిపియం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా పేదలపై జూలుం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములు భూకబ్జా దారులు అక్రమిస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకుంటే గుడిసె వాసులకు హక్కు పత్రాలు ఇవ్వ కుండ వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు బనాయిస్తూ ప్రభుత్వం పేదల పట్ల కఠినవైఖరి వ్యవహరిస్తుందని అన్నారు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గుడిసె వాసులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఈనెల 18న జరిగే బస్సు యాత్ర ప్రారంభ కానున్నదని అన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్య రాలు బందకారత్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య తదితరులు హజరు కానునట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లాల్య, రమేష్, వెంకన్న, ఉపేందర్, శంకర్ పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు ఎన్ఆర్ఐ మధు చేయూత

వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహిం చాలని, సమాజ సేవకు హితోధికంగా సేవ చేయా లని వందేమాతరం ఫౌం డేషన్ ఫౌండర్ రవీందర్ తెలిపారు. నితిన్ ఫౌండే షన్‌లో మధుయాదవ్ పుట్టినరోజును పురస్క రించుకొని మండలం లోని నిరుపేద విద్యార్థులకు ల్యాప్‌టాప్స్, నోటుబుక్స్ ,పెన్స్, కంపాస్క్ బాక్స్, వివిధ స్టేషనరీ వస్తువులు గురువారం పంపిణీ చేయడము జరిగిందని వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కలపల్లి రవీందర్ తెలిపారు. ఎన్నారై మధు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రబృందం పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నితిన్ భవన్ లో వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కలపల్లి రవీందర్ పాల్గొని మాట్లాడారు. ఆబోతు మధు మా పూర్వ విద్యార్థి . అతను భారతదేశంలో లేకపోయినా కూడా తాను పుట్టిన గడ్డకి రుణము తీర్చుకోవడానికి సుమారు రూ.50 వేల ఖర్చుతో పేద విద్యార్థులకు ఈ కార్యక్రమము చేయడము చాల గర్వకారణమన్నారు. ఇలాగే ఎల్లా వేళలా ఫౌండేషన్ కీ తోడ్పాటును అందిస్తానని మాట ఇచ్చారని తెలిపారు. మునుముందు మధు ఉన్నత శిఖరాలకు చేరాలని, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చేయూతను అందించాలని మా ఫౌండేషన్ ద్వారా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని రవీందర్ తెలిపారు.

ఈ కార్యక్రమములో ఆబోతు మధుమిత్ర బందము సందీప్, తరాల అజయ్ పంజాల, ప్రకాష్ మంగలపెల్లినర్కుటి సారయ్య, షేక్ అమీర్, నవీన్ రామగిరి, దూకుంట్ల విక్రమ్, చీకటి సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ వైద్యానికి ప్రభుత్వం తూట్లు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పేదల ఆరోగ్య సంరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ వైద్యానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వ్యాధుల చికిత్సను తగ్గించిందన్నారు.

ఝాన్సీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : సురేష్



నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే ఎన్నికల్లో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మా ట్లాడారు. కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. స్థానికురాలు, చెర్లపాలెం వాస్తవ్యులు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా మండలం నుండి కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు తరలివెళ్లారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు ముత్యాల పూర్ణచందర్, తోటకూర శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురంవినోద్, యూత్ ఉపాధ్యక్షుడు సంతోష్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవులమహేష్, కొండ్రాతి శ్రీనాథ్ సీనియర్ నాయకులు ఎండీ.ముత్తర్ పాషా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలనే విక్రయించాలి



నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం గుర్తింపు పొందిన బ్రాండెడ్ విత్తనాలను రైతులకు విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పలు పురుగుల మందులు, విత్తనాల షాపు లలో గురువారం వ్యవసాయశాఖ అధ్వర్యంలో తనిఖీ లు నిర్వహించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించే టప్పుడు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని,గడువు దాటిన విత్తనాలు షాపులలో నిల్వ ఉంచవద్దని, రైతులకు విక్రయించవద్దని, స్టాక్ బోర్డు ఎప్పటికీ అప్పుడు అప్ డేట్ చేయాలని సూచించారు.వరి విత్తనాలు రైతులకుఅమ్మే టప్పుడు వాటి కాలపరిమితి రైతులకు వివరించి అమ్మాలని,ఇన్ వాయిస్,సోర్స్ సర్టిఫికేట్ కలిగిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని తెలిపారు.ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు ఉన్న కారణంగా 60-80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తరువాత రెండవ వర్షానికి భూమి లో వేడి చల్లారిన విత్తనాలు విత్తు కోవాలని, రైతులు తొందరపడి కొద్ది పాటి వర్షానికి విత్తనాలు విత్తుకోవద్దని సూచించారు.

కవులు, రచయితలు ప్రజల కోసం పని చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కవులు, రచయితలు ప్రజల హక్కుల కోసం, ప్రజల హితం కోసం పని చేయాలని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక బ్యాంక్ కాలని లోని శుభోదయం కార్యాలయం లో శ్రీ శ్రీ వర్ధంతిని జరిపారు. మొదటగా శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మహాకవి శ్రీ శ్రీ పీడిత , తాడిత, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం కవిత్వం ద్వారా కషి చేశారన్నారు. శ్రీ శ్రీ తాను రాసిన ప్రముఖ కవితా సంపుటి లు అయిన "మహా ప్రస్థానం" "మరో ప్రస్థానం"లలో వారికి అండగా ఉంటూ బలవంతులు ,పెట్టుబడి దారులు, వైఖరిని ఎండగడుతూ , ప్రభుత్వాల నిరంకుశ పాలన, ఫాసిస్టు విధానాల ను వ్యతి రేకించి సమాజం లోని అన్ని వర్గాల శ్రేయస్సు కోసం కషి చేశారన్నారు.

ఈ సమావేశం లో కవులు లక్ష్మి కాంత రావు, బొడ్డుపల్లి పాపయ్య ,అజీజ్ ఖాన్ , గణేష్ వీర స్వామి, నీలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల సరఫరాను అరికట్టాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ - కాటారం

నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు సరఫరాను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిషేధిత బిజీ-3(గ్లైసిల్) నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనీ రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. మన మండలంలో ప్రధాన పంటగా 16000 ఎకరాల పత్తి సాగు చేస్తున్నారని అయితే కొందరు అక్రమార్కులు డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి నిషేధిత బిజీ-3 నకిలీ పత్తి విత్తనాలను, గడ్డి మందులను దిగుబడి చేసుకొని మండలంలోని అమాయక రైతులకు అంటగడుతున్నారని తెలిపారు. ఈ పత్తి విత్తనాల సాగుతో గడ్డి మందుల వినియోగంతో భూసారం తగ్గి క్యాన్సర్ కారకాలు భూములు పెరుగుతాయని అనేక పరిశోధనలు తేలిందని తెలిపారు. నిపుణుల సూచన మేరకు ఈ నకిలీ పత్తి విత్తనాలను, గడ్డి మందులపై ప్రభుత్వం నిషేధం విధించింది అని అన్నారు. ఈ విత్తనాల సాగుతో తాత్కాలికంగా వ్యయం తగ్గిన దీర్ఘకాలికంగా కలిగే నష్టాలు ఎక్కువ అని పేర్కొన్నారు. రైతులు అవగాహన లేకపోవడంతో వ్యాపారులు చెప్పింది విని ఎక్కువగా మోసపోతున్నారని, జూన్ నెలలో వ్యవసాయానికి కీలకం కావున రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారు కాబట్టి జిల్లా పోలీసు యంత్రాంగం ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు పకడ్బందీగా చేపట్టి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బందాన్ని ఏర్పాటు చేసి విస్తతంగా తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తున్న స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఫెర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించి. అనుమతులేని ఫెర్టిలైజర్ షాపులను వెంటనే సీజ్ చేయాలని అన్నారు. పంటలు దిగుబడిలో విత్తనాలేదే ప్రధాన పాత్ర అని, అలాంటి విత్తనాలను నాణ్యత ప్రమాణాలతో రైతులకు అందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చొరవ చూపాలని అన్నారు. వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నకిలి విత్తనాలు పూర్తి అరికట్టాలని కోరారు.



మహారాష్ట్ర రైతుల పోరాటంవిజయవంతం

నవతెలంగాణ-మహదేవపూర్

మేడిగడ్డ ప్రాజెక్టు పరిధిలోని125 హెక్టార్ల భూమిముంపుకు గురైందని తెలంగాణ ప్రభుత్వం మేడిగడ్డబ్యారేజీ నష్టపోతున్న 12 గ్రామాల రైతులకు37 కోట్లుమంజూరు కాగా మొదటి విడతగా 11 కోట్లు మాత్రమే విడుదల చేసింది. దీతో మిగతా 26 కోట్లువిడుదల చేయాలని కోరుతూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో రెండు రాష్ట్రాలు ప్రభుత్వాలకు రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. దీంతో చివరకు మహారాష్ట్ర గడ్చిరోల్లి జిల్లా సిరివంచ తాలూకా 12 గ్రామాల రైతులు పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్పించినా కర్ఫ్యూ విధించినా ప్రతిరోజు నలుగురు చొప్పున దీక్షలో కూర్చుండి విజయం సాధించారు. మహారాష్ట్రఉప ముఖ్యమంత్రి జిల్లా మంత్రి పడ్నవిస్ తెలంగాణ ప్రభుత్వం ఇవ్వకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ద్వారా 26 కోట్లు మంజూరు చేయడంతో గురువారం ఎంపీ అశోక్ నేతఎమ్మెల్సీ రాందాస్ అంబేద్కర్ 300 మంది రైతులకు చెక్కులను పంపిణీ చేశారు.

కాలేశ్వరం-ముక్తీశ్వర స్వామీ వారి సన్నదిలో పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి సన్నిధిలో గురువారం అభిషేకం చేశారు. కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుగ్రహం ఆయనపై,ఆయన కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు ఆకాంక్షించారు మండలంలోని శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ పూర్ మండలం పలుగుల గ్రామంలో కొట్టే సంపతి భాగ్యలక్ష్మి వివాహ మహోత్సవం బుధవారం రాత్రి జరిగింది. నూతన వధూవరులను బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జక్కు రాకేష్ హాజరై ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల చనిపోయిన ముత్యాల రాజయ్య పసల ఎర్రయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సర్పంచ్ సస్పెన్షన్‌కు సవాలక్ష కారణాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్దబోయిన రాము సస్పెన్షన్ కు సవాలక్ష కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు మాట వరసగా అభిప్రాయపడుతున్నారు. గతంలో రెండు పర్యాయములు సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయి మూడవసారి అతి కష్టం మీద సర్పంచిగా నెగ్గిన అది కాంగ్రెస్ పార్టీకి మూడు నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. కాంగ్రెస్ పార్టీకి మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీ అయినా పస్రా కాంగ్రెస్ పార్టీకి కలకాలం కంచుకోటగా ఉండేది ఇక్కడ ఉన్న 3 ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ ప్రతిసారి గెలుచుకునేది కానీ సర్పంచ్ నెగ్గిన తర్వాత వచ్చిన ఎన్నికల్లో మూడు ఎంపీటీసీ స్థానాలను కోల్పోయింది సర్పంచ్ ఎన్నికల తర్వాత ఆ పార్టీకి అతి పద్ద మైనస్ మూడు ఎంపీటీసీ స్థానాలను కోల్పోవడం, సర్పంచ్ ఉప సర్పంచ్ ఒకే పార్టీకి చెందిన వారైనా ఏనాడు ఇంతవరకు వారు మాట్లాడుకున్న సందర్భాలు లేవు. ఉప సర్పంచ్ అంటే సర్పంచ్ కి అసలు గిట్టేది కాదు. ఉప సర్పంచ్ కుర్చీని కార్యాలయంలో ఆఫీసులో ఒక మూల తోసివేసిన సంఘటన జరిగింది. నాటి నుండి నేటి వరకు ఉపసర్పంచ్ కూడా ఆ సీట్ లో ఇప్పటికీ కూర్చోలేదు. ఎన్నికల సమయంలో



దండాలు దస్కాలు పెట్టిన వ్యక్తి గెలిచిన తర్వాత నియంతలా రారా పోరా అంటూ బూతులు తిట్టే సంస్కృతి ఒంట పట్టించుకున్నారు. ఇటీవల పాత్రికేయులను తిట్టిన విషయంలో కూడా స్థానిక పసర పోలీస్ స్టేషన్లో సర్పంచ్ రాము పై కేసు నమోదు అయింది. గ్రామపంచాయతీలో రెండవ బొడ్రాయి ఏర్పాట్ల ను నియంత్రించడంలో వైపల్యం చెందారు ఒకటికి రెండుసార్లు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను ఏకతాటి మీదకు తేవలసిన గురుతర బాధ్యత ఉన్నప్పటికిని ఆ ప్రయత్నం చేయలేదని స్థానికులు అంటున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హెూదాలో ఉండి అనేక పోరాటాలు చేస్తుంటే ఏ పోరాటంలోనూ కలిసి రాకపోగా వ్యతిరేకంగా పనిచేశారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం తాము పెట్టిన ఖర్చు డబ్బులు కూడా ఇవ్వకుండా గెలుపు కోసం ప్రచారం చేస్తే తమకు ప్రాధాన్యత ఇవ్వకుండా చేశారని బాహటంగానే అంటున్నారు. పక్క పంచాయతీలో అభివద్ధి వేగంగా జరుగుతుంటే పసర పంచాయతీలు అభివద్ధి జరగకపోవడానికి కారణం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చల్వాయి గోవిందరావుపేట పంచాయతీలతో పోలిస్తే పసర పంచాయతీలో సిసి రోడ్ల ఏర్పాటు తక్కువగా ఉందని అధికారులు ప్రజలు తెలుపుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వైఫల్యం చెందారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. సస్పెన్షన్ ఎంత ఏమో ఆలస్యంగా జరిగిందని ఇంకా ముందు జరిగి ఉంటే పార్టీకి నష్టం వాటిల్లేది కాదని అంటున్నారు. నూతనంగా గహాలు ఇండస్ట్రీస్ నిర్మించుకునే వారు తమకు జరుగుతున్న ఇబ్బందులను జిల్లా కాంగ్రెస్ కమిటీ ముందు నివేదించారు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. పంచాయతీ కాంగ్రెస్ వార్డు సభ్యుల కన్నా ఇతర పార్టీల వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులను వెనకేసుకుంటూ వారికి పనులలో భాగస్వామ్యాన్ని కలిపిస్తూ దారుణంగా అవమానించారని అధిష్టానం ముందు వాపోయారు. సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు , కోతుల సమస్య, త్రాగునీరు విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని అంటున్నారు..



తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తొలికాకు కూలీలకు బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల ఐక్యత కార్యక్రమం పసర గ్రామ సిపిఐ ఎం కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మరియు మహిళా విభాగానికి చెందిన ఐద్వా సంఘాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో తునికాకు బోనస్ అన్ని జిల్లాల్లో ఇవ్వడం లేదని కొన్ని జిల్లాలలో మాత్రమే ఇస్తున్నారని ఆయన అన్నారు అదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలలో మాత్రమే తునికాకు సేకరణ దారుల అకౌంట్ లో డబ్బులు పడుతున్నాయి కానీ ములుగు జిల్లాలో ఇంకా బోనస్ లు పడటం లేదని అన్నారు అలాగే ఈ సంవత్సరంలో తునికాకు కోసిన వారికి కూడా డబ్బులు రాలేదన్నారు. డాగులు వెళ్లి నెల గడిచిన కూడా వారి యొక్క అకౌంట్లో ఇంకా డబ్బులు పడటం లేదని ఈ ఆలస్యానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సమాధానం చెప్పాలని ఆయన అన్నారు, అలాగే పొడుభూముల సర్వే జరిగిన భూములన్నింటికీ హక్కు పత్రాలు అందరికీ ఇవ్వడం లేదని అన్నారు. సర్వే చేసిన ప్రతి భూమికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించడానికి రైతుల నుండి లారీల యజమానులు ఒక లారీ లోడుకు పదివేల రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని దీనికి కారణం మిల్లర్లు వద్ద కొనుగోలు ఆపడం మరియు కొంత కొన్ని యాజమాన్యాలు మాత్రమే ధాన్యం కొనడం వలన ఎక్కువ లారీలు అక్కడే రోజుల తరబడి ఉండటం వలన లారీల యజమానులు రైతుల నుండి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం యూరియా ధరలు, డిఏపి ధరలు బాగా అలాగే పురుగు మందులు ధరలు బాగా పెరుగుతున్నాయని దీనివలన రైతులు పెట్టుబడులు చెల్లించలేక పంటలను వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వాటి ధరలను తగ్గించి రైతులను ఆదుకోవాలని అలాగే రైతులు వ్యవసాయం చేయడానికి ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కోట కష్ణారావు, ఐద్వా సంఘం జిల్లా నాయకురాలు మంచాల కవిత , వంక నాగేష్ కల్తీ రమేష్ ఊకె ప్రభాకర్ కారం రజిత కందుల రాజేశ్వరి సంకినేని రాజేశ్వరి మచ్చ సువర్ణ ముద్ధబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని జీవంత రావు పల్లి గ్రామములో కమ్యూనిటీ డేవల్పమెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే సీతక్క గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, 20 లీటర్ల వాటర్ క్యాన్ కు కేవలం 5 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన కమ్యూనిటీ డెవలప్ మెంట్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా మారుమూల గ్రామాలకు మీ సేవలు అందించే విధంగా ఉండాలని సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,స్థానిక సర్పంచ్ రత్నం భద్రయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కష్ణ,ఉప సర్పంచ్ తో పాటు స్థానిక వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని బీరెల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ఆశన్నగూడ ఎల్లాపూర్ లో ఇటీవల మతి చెందిన వట్టం శ్రీను దశదినకర్మకు గురువారం స్థానిక ఎంపీటీసీ ఇర్సవడ్ల భవాని నారాయణ, వార్డు సభ్యులు లతో కలిసి హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి ఇర్సవడ్ల భవాని నారాయణ మాట్లాడుతూ మతుడు వట్టం శ్రీను కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జాజ విజయ, మాజీ ఎంపీటీసీ మంకిడి నర్సయ్య, ఉపసర్పంచ్ వంగరి అనసూర్య సదానందం, వార్డు సభ్యులు కెక్కెర్ల సాంబరతి, బెజ్జూరి వెంకన్న, ఈసం సమ్మయ్య, నాయకులు నరేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.